



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక





సంపుటి: 4 సంచిక: 321, పేజీలు - 08

ఆదివారం, ఏప్రిల్ 13, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## రేవంత్ ఒంటరి పోరు
# ఇంకా ఎన్నాళ్లు.?

### – సీఎంను మంత్రులు పట్టించుకునేదెప్పుడు.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒంటరి వాడయ్యాడనిపిస్తుంది. ఆయనపై ముప్పేట దాడికి దిగుతున్నా మంత్రులు పెద్దగా రెస్పాండ్ కావడం లేదు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నుంచి మాజీ మంత్రి హరీశ్ రావు వరకూ నిత్యం రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నా కాంగ్రెస్ నేతలు లైట్ గానే తీసుకుంటున్నారు. ప్రతి విమర్శకు ముఖ్యమంత్రి స్వయంగా తానే సమాధానం ఇచ్చుకోవాల్సిన పరిస్థితి. తానే కౌంటర్ ఇవ్వాల్సిన దుస్థితులు నెలకొన్నాయి. ప్రతి విషయాన్ని చిలవలు, పలవలుగా చేసి విమర్శలు చేస్తున్నప్పటికీ, ముఖ్యమంత్రిని ఏకవచనంతో సంభోదిస్తూ, దుర్భాషలాడుతున్నప్పటికీ మంత్రులు ఎవరూ పెద్దగా స్పందించడం లేదు.

**గత ప్రభుత్వ హయాంలో..**

ఎవరో ఒకరిద్దరు స్పందించినా వారి మాటలు మాత్రం జనంలోకి వెళ్లడం లేదు. ప్రత్యర్థులు చేసిన విమర్శలే ఎక్కువ హైలెట్ అవుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో పెద్దయెత్తున భూ కుంభకోణం జరిగిందని, దాదాపు పదివేల కోట్ల రూపాయల డీల్ జరిగిందంటూ బీఆర్ఎస్ నేత కేటీఆర్ చేసిన ఆరోపణలకు కాంగ్రెస్ నుంచి సరైన కౌంటర్ రాలేదు. గతంలో కేసీఆర్ హయాంలో ప్రజల నుంచి ఎటువంటి ఆందోళన తలెత్తినా ఊరుకునే వారు కారు. గొంతెత్తితే కేసులు నమోదు

2లో..

## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు
# అసాధారణ ఆదేశం

### – 3 నెలల డెడ్ లైన్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అసాధారణ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఓ కీలక విషయంలో డెడ్ లైన్ విధించింది. ఇప్పటివరకూ దేశంలో వివిధ వర్గాల అధికారులు, నేతలు, ప్రభుత్వాలకు డెడ్ లైన్లు పెట్టిన సుప్రీంకోర్టు ఇప్పుడు ఏకంగా రాష్ట్రపతికే డెడ్ లైన్ విధించడం చర్చనీయాంశమవుతోంది. తాజాగా తమిళనాడు గవర్నర్ బీఎన్ రవి విషయంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయం సంచలనంగా మారింది.రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించి పంపిన బిల్లుల్ని ఆమోదించడం లేదా తిరస్కరించడం చేయకుండా పెండింగ్ లో పెట్టుకుంటున్న గవర్నర్లకు చెంపపెట్టులాంటి ఆదేశాల్ని సుప్రీంకోర్టు తాజాగా ఇచ్చింది. తమిళనాడు గవర్నర్ బీఎన్ రవి ఇలా తమిళనాడు అసెంబ్లీ పంపిన 10 బిల్లుల్ని ఎటూ తేల్చకుండా పెండింగ్ లో

2లో..

# ప్రైవేట్ సెక్టార్లలోనూ రిజర్వేషన్లు.?

### – తెలంగాణలో తెరపైకి కొత్త ప్రతిపాదన.. సాధ్యమేనా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ బిల్లును అమలు చేసే దిశగా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే స్థానిక సంస్థలు, విద్యా, ఉపాధి రంగాల్లో బీసీలకు ప్రస్తుతం 29 శాతం రిజర్వేషన్లు అమలవుతుండగా వాటిని 42 శాతానికి రిజర్వేషన్లు పెంచాలంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టగా ఆమోదం కూడా పొందింది. ఈ బిల్లులను కేంద్రానికి పంపించి పార్లమెంట్‌లో ఆమోదింపజేయాలన్న ప్రయత్నాలు చేస్తోంది.

2లో..

# ఫీడ్ బ్యాక్‌తో అలెర్ట్

### – దారిలో పెట్టకుంటే అసలుకే మోసం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐదోసారి కూడా అధికారంలోకి రావాలని భావిస్తున్నారు. అందుకే ఈసారి ఆయన అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఒకవైపు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ వెళుతూ ప్రజల విశ్వాసం పొందడానికి ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నాలుగు వేల రూపాయలు పింఛను నెలకు ఇస్తున్నారు. అలాగే దివ్యాంగులకు ఆరు వేలు ఇస్తున్నారు. అదే సమయంలో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని గత దీపావళి నుంచి అమలు చేశారు. ఇక లాండ్ టైటలింగ్ యాక్ట్ ను రద్దు చేశారు. త్వరలో మెగా డీఎస్సీని కూడా పూర్తి చేసి నిరుద్యోగుల నుంచి మద్దతు పొందేందుకు ప్రయత్నిస్తున్నారు.

**పథకాలను గ్రౌండ్ చేస్తూ..**

మరొకవైపు మే నెలలో అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసి రైతాంగాన్ని ఆకట్టుకునే ప్రయత్నంలో చంద్రబాబు ఉన్నారు. మే నెలలో ఈ పథకం ప్రారంభమయితే, ఇక పంటలకు గిట్టుబాటు ధర వచ్చేలా చూడగలిగితే వచ్చే ఎన్నికల్లో అన్నదాతలు కూడా తమకు వెన్నుదన్నుగా నిలుస్తారని నమ్ముతున్నారు. ఇందుకోసం ఇటీవల బడ్జెట్ లోనూ ఈ పథకానికి నిధులు కేటాయించారు. అలాగే ఇక జూన్ నెలలో పాఠశాలలు ప్రారంభం కాగానే తల్లికి వందనం పథకం కూడా అమలు చేయనున్నారు. ఎంత మంది పిల్లలున్నా అందరికీ ఏడాదికి పదిహేను వేల రూపాయలు ఇస్తామని చంద్రబాబు పదే పదే చెబుతూ మహిళలను

2లో..

## వైఎస్ఆర్‌సీపీ రాజకీయ
# సలహా కమిటీ కన్వీనర్‌గా సజ్జల

### - పీఏసీని ప్రకటించిన జగన్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆ పార్టీ రాజకీయ వ్యవవహారాల కమిటీని పునర్ వ్యవస్థీకరించారు. కీలక నేతగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డిని చైర్మన్ గా ప్రకటించారు. మరో 33 మంది సభ్యులను ప్రకటించారు. ఈ కమిటీ నిర్ణయాల ద్వారా పార్టీ కార్యక్రమాలు ఖరారు అవుతాయి.

**- ఉన్నా లేనట్లుగా ఉండే వైసీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ**

నిజానికి వైసీపీలో పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ మొదటి నుంచి ఉంది. ఇది ఓ రకంగా పొలిట్ బ్యూరో లాంటిది. కానీ సమావేశాలు జరిగినట్లుగా పెద్దగా సమాచారం బయటకు రాదు. పార్టీ పదవులు ఇవ్వాలనుకున్న సీనియర్లకు ఇందులో సభ్యులుగా నియమించేవారు.

2లో..

## దమ్ముంటే
# ఆ ఎంపీ ఎవరో చెప్పు

### – కేటీఆర్‌కు డీకే అరుణ సవాల్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదం తాలూకు రచ్చ ఇంకా కొనసాగుతూనే ఉంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం తెలంగాణ రాజకీయాలలో అధికార, ప్రతిపక్ష పార్టీ నేతల మధ్య మాటల యుద్ధానికి కారణంగా మారింది. తాజాగా ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పైన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఒక బీజేపీ ఎంపీ కి కూడా ఈ వ్యవహారంతో సంబంధం ఉందని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. అయితే తాజాగా కేటీఆర్ చేసిన ఆరోపణల పైన బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,

2లో..

## నేషనల్ హెరాల్డ్ కేసులో
# కీలక పరిణామం

### - రూ.700 కోట్ల ఆస్తుల స్వాధీనానికి ఈడీ రెడీ




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.700 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలు ప్రారంభించింది. నేషనల్ హెరాల్డ్‌ను ప్రచురించే ఏజేఎల్ సంస్థను యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ కొనుగోలు చేసింది. ఇందులో సోనియా

2లో..

## ఈ నెల 14 నుంచి
# భూభారతి అమలు

- భూభారతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష
- పైలట్ ప్రాజెక్టు కోసం మూడు మండలాలను ఎంపిక చేసినట్లు వెల్లడి
- ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తామన్న ముఖ్యమంత్రి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రజలకు అందుబాటులో ఉండేలా భూభారతి పోర్టల్ ను రూపకల్పన చేసినట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుంచి భూభారతిని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సచివాలయంలో భూభారతిపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మొదట పైలట్ ప్రాజెక్టుగా

2లో..

## పద్మశ్రీ గ్రహీత వనజీవి రామయ్య కన్నుమూత

### – అరుదైన వ్యక్తిగా గుర్తింపు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పర్యావరణ ప్రేమికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య కన్నుమూశారు. ఆయన వయస్సు 85 సంవత్సరాలు. ఈ తెల్లవారు జామున ఖమ్మంలోని తన నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. గుండెపోటు కారణంగా

2లో..

## వారంలోగా
# క్షమాపణ చెప్పాలి

### – బీఆర్ఎస్ నేతకు టీజీపీఎస్సీ పరువు నష్టం నోటీసులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గ్రూప్–1 ఫలితాలపై తప్పుడు ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) పరువు నష్టం నోటీసులు పంపింది. వారం రోజుల్లో క్షమాపణ చెప్పాలని, లేకపోతే క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టకూడదని రాకేశ్ రెడ్డిపై ఆంక్షలు విధించింది. తమపై నిరాధార ఆరోపణలు చేశారని టీజీపీఎస్సీ మండిపడింది. ఈ క్రమంలోనే రాకేశ్ రెడ్డికి పరువు నష్టం నోటీసులు పంపింది. కాగా, టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్–1 పరీక్షల్లో అవకతవకలు జరిగాయని బీఆర్ఎస్ నేత ఏ. రాకేష్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఏప్రిల్ 4 తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన ఈ ఆరోపణలు చేశారు. గ్రూప్–1 పరీక్షల్లో 563 పోస్టులు ఉండగా మొదటి 500 ర్యాంకుల్లో ఒక్క తెలుగు మీడియం విద్యార్థి కూడా లేకపోవడం అనుమానాస్పదంగా ఉందన్నారు. ఇది ఎంపిక ప్రక్రియపై సందేహాలను కలిగిస్తోందని చెప్పారు. కొన్ని ప్రత్యేక పరీక్షా కేంద్రాల నుండి పలువురు అభ్యర్థులు విజయం సాధించారన్నారు. కేవలం రెండు కేంద్రాల నుంచే 74 మంది టాపర్లు రావడం మరియు 15 కేంద్రాల నుండి అందరూ ర్యాంకర్లు ఉండటంపై ఆయన ప్రశ్నలు

2లో..

# వక్ఫ్ చట్టంపై బెంగాల్‌లో ఆందోళనలు

### – ముగ్గురు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడి



**కోల్కతా (ప్రశ్న న్యూస్)** వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. మాల్డా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు ఆందోళనలు చేపట్టి, రోడ్లను దిగ్బంధించారు. ఈ నిరసనలు ఉద్రిక్తతకు దారితీయడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని పోలీసులు తెలిపారు. ఘర్షణలలో ఇద్దరు మృతి చెందగా, కాల్పుల్లో మరొకరు మరణించినట్లు పోలీసులు వెల్లడించారు. నిరసనకారులను అదుపు చేసేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు.

2లో..

# రేవంత్ ఒంటరి పోరు ఇంకా ఎన్నాళ్లు.?

చేసేవారు. కనీసం ధర్నా చౌక్ లో ఆందోళన చేసుకునేందుకు కూడా వీలుండేది కాదు. అదే సమయంలో పౌరహక్కుల సంఘాలతో పాటు పార్టీ నేతలతో భేటీ అయ్యే వారు కాదు.

### సోషల్ మీడియా కూడా..

కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న నిర్ణయాలను వెనక్కు తీసుకుంటున్నా తెలంగాణాలో మేధావులతో పాటు ప్రజాసంఘాల అభిప్రాయాలను కూడా తెలుసుకునే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుందని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లలేకపోతున్నారు. ముఖ్యంగా మంత్రి పదవులు రాలేదని కొందరు. కేబినెట్ లో ఉండి కూడా నామమాత్రంగా మరికొందరు ప్రేక్షకపాత్ర పోషిస్తుండటంతో రేవంత్ కు మద్దతుగా నిలిచేవారు కరువయ్యారు. దీనికి తోడు బీఆర్ఎస్ సోషల్ మీడియాతో పోటీగా కాంగ్రెస్ సోషల్ మీడియా బలహీనంగా ఉందని గత కొద్ది రోజులుగా పరిశీలిస్తే అర్ధమవుతుంది. మొత్తం మీద రేవంత్ రెడ్డిపై చేస్తున్న విమర్శలకు దీటుగా సమాధానం చెప్పలేక కాంగ్రెస్ తన గొయ్యిని తానే తవ్వుకున్నట్లు కనిపిస్తుంది. ఇప్పటికైనా నేతల తీరు మారాలని పార్టీ అభిమానులు కోరుకుంటున్నారు.

# రాష్ట్రపతికి సుప్రీంకోర్టు అసాధారణ ఆదేశం

పెట్టుకోవడంతో ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు వాటిని ఆమోదిస్తున్నట్లు తెలిపింది. ఇప్పుడు దానికి కొనసాగింపుగా రాష్ట్రపతి వద్దకు వచ్చే బిల్లులపై స్పందించింది. తమిళనాడు గవర్నర్ విషయంలో ఇచ్చిన తీర్పును ఆన్ లైన్లో సుప్రీం అప్ లోడ్ చేసింది.గవర్నర్ రాష్ట్రపతి పరిశీలన కోసం పంపిన బిల్లుల్ని పెండింగ్ లో పెట్టకుండా మూడు నెలల్లోనే నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇవాళ తొలిసారి ఆదేశాలు ఇచ్చింది. ఆ బిల్లులను రిజర్వ్ చేసిన తేదీ నుండి మూడు నెలల వ్యవధిలోపు రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాల్లో పేర్కొంది. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్దేశించిన గడువును అమలు చేయడం రాష్ట్రపతి బాధ్యత అని తెలిపింది. మూడు నెలల గడువు దాటి ఏదైనా ఆలస్యం జరిగితే, తగిన కారణాలను నమోదు చేసి సంబంధిత రాష్ట్రానికి తెలియజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కేంద్రంతో రాష్ట్రాలు కూడా మాట్లాడి ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు తెలిపింది. తద్వారా బిల్లుల్ని మాత్రం పెండింగ్ లో పెట్టడానికి వీల్లేదని తేల్చిచెప్పేసింది.

# ఫీడ్ బ్యాక్‌తో అలెర్ట్

తన వైపు నుంచి వెళ్లిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

### ఇసుకను సొమ్ము చేసుకుంటూ..

అయితే ఎమ్మెల్యేలపై మాత్రం చాలా వరకూ వ్యతిరేకత ఉందని ఆయనకు వచ్చే ఫీడ్ బ్యాక్ ద్వారా అందుతున్నట్లు తెలిసింది. ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఉచిత ఇసుకను సొమ్ము చేసుకుంటున్నారన్న ఫిర్యాదులు అందుతున్నాయి. దాదాపు 70 శాతం మంది ఎమ్మెల్యేలపై ఉచిత ఇసుకలో చేతివాటాన్ని చూపుతున్నారన్న ఫిర్యాదులు పార్టీ స్థానిక నేతల నుంచే ఫిర్యాదులు అందుతున్నాయి. తాము ప్రజల కోసం ఉచిత ఇసుక పథకాన్ని ప్రవేశపెడితే దానిని ఓట్ల రూపంలో మలచుకోవాల్సిన ఎమ్మెల్యేలు ఎక్కువ మంది సొమ్ము చేసుకోవడంపై చంద్రబాబు ఒకింత ఆగ్రహంగా ఉన్నట్లు తెలిసింది. వీరికి ఎన్ని సార్లు వార్నింగ్ ఇచ్చినా వారిలో మార్పు లేకపోవడంపై ఇటీవల ఒకింత సీరియస్ కామెంట్స్ చేసినట్లు సమాచారం.

### కొత్తగా ఎన్నికైన..

దీంతో పాటు కొందరు ఎమ్మెల్యేలు మద్యం దుకాణాల్లో వాటాదారులుగా చేరి ప్రజల్లో చెడ్డపేరు తెచ్చుకుంటున్నారన్న ఫీడ్ బ్యాక్ కూడా అందడంతో ఎమ్మెల్యేలను కట్టడి చేయడంపైనే చంద్రబాబు ఎక్కువగా ఫోకస్ పెట్టినట్లు తెలిసింది. ఎక్కువ మంది కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల పనితీరు బాగా లేదని కూడా సర్వే నివేదికలు అందడంతో వీరికి వార్నింగ్ లతో సరిపెట్టేకన్నా వచ్చే ఎన్నికల నాటికి మార్చేయడమే బెటర్ అన్న నిర్ణయానికి చంద్రబాబు వచ్చినట్లు తెలిసింది. అయితే ఇంకా నాలుగేళ్ళు సమయం ఉండటంతో వారిలో మార్పు కనిపిస్తే తిరిగి టిక్కెట్ ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తానని కూడా అంతర్గత సమావేశాల్లో చంద్రబాబు చెప్పినట్లు తెలిసింది. మొత్తం మీద చంద్రబాబు తన పాలనపైన కన్నా ఎమ్మెల్యేల పనితీరుపైనే ఎక్కువగా భయపడుతున్నట్లు తెలిసింది.

# ప్రైవేట్ సెక్టార్లలోనూ రిజర్వేషన్లు.?

ఓవైపు ఈ బీసీ బిల్లు అమలుకు ప్రయత్నాలు జరుగుతున్న సమయంలోనే మరోవైపు ప్రైవేటు సెక్టార్లలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలన్న వాదన ఇప్పుడు తెరపైకి వచ్చింది. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంత రావు ఈ ప్రైవేట్ సెక్టార్లలోనూ రిజర్వేషన్ల అంశాన్ని ప్రస్తావించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో బీసీల రిజర్వేషన్లను 42 శాతం పెంచేందుకు సీఎం రేవంత్ రెడ్డి అన్ని రకాలుగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా కేబినెట్‌లో నిర్ణయం తీసుకోవటం, అసెంబ్లీ బిల్లు పాస్ చేయటం, ఇందుకోసం బడ్జెట్‌లో రూ.150 కోట్లు కేటాయించటం శుభసూచికమని చెప్పుకొచ్చారు. అయితే.. ప్రభుత్వ రంగాల్లోనే కాకుండా ప్రైవేటు సెక్టార్లలోనూ రిజర్వేషన్లు ఎప్పుడు అమలవుతాయో అప్పుడే సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయని అభిప్రాయపడ్డారు. దీన్ని కూడా అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి వీహెచ్ రిక్వెస్ట్ చేశారు.కాగా వీహెచ్ తీసుకొచ్చిన ఈ ప్రస్తావన ఇప్పుడు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు తెరలేపింది. ప్రభుత్వ రంగాల్లో అమలవుతున్నట్టుగా ప్రైవేటు సెక్టార్లలో రిజర్వేషన్లు తీసుకురావటం సాధ్యమైనా.? అసలు ఇలాంటి పద్ధతి వేరే రాష్ట్రాల్లో ఏమైనా ఉందా.? ఇలాంటి విధానాన్ని తీసుకురావటం వల్ల ఎలాంటి సవాళ్లు ఎదురవుతాయి.? అన్న ప్రశ్నలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. అయితే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4) ప్రకారం సామాజికంగా, విద్యా పరంగా వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ రంగంలో రిజర్వేషన్లను అనుమతిస్తుంది. అయితే, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల గురించి ప్రత్యేకంగా ఎటువంటి నిబంధన లేదని న్యాయనిపుణులు చెబుతున్నారు. ప్రైవేట్ రంగ ఉద్యోగాల్లో రిజర్వేషన్లను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం సైతం ఇప్పటివరకు ఎలాంటి ప్రత్యేక చట్టాన్ని తీసుకురాలేదు. కానీ కొన్ని రాష్ట్రాలు మాత్రం తమ స్థాయిలో ఈ అంశంపై చర్యలు చేపట్టాయి. తమిళనాడులో టెక్నికల్ విద్య సంస్థల ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ల కోసం పాలసీలు తీసుకొచ్చినట్టు తెలుస్తోంది. హర్యానా ప్రభుత్వం సైతం ప్రైవేట్ కంపెనీల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకు ఇవ్వాలన్న నిర్ణయం తీసుకుంది.ప్రస్తుత కాలంలో ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు వేగంగా పెరుగుతున్నాయి. కానీ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు వర్గాలకు వాటిలో స్థానం దక్కడం చాలా తక్కువగా ఉందని ప్రైవేట్ రంగ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు లేని పరిస్థితుల్లో మరింత వెనుకబడి పోతున్నాయన్న అభిప్రాయాన్ని కొంత మంది నేతలు వ్యక్తపరుస్తున్నారు. అందువల్ల ప్రభుత్వ మాదిరిగా ప్రైవేట్ రంగంలోనూ రిజర్వేషన్లను కల్పించాలన్న వాదనను వినిపిస్తున్నారు. ప్రైవేట్ సెక్టార్లలో రిజర్వేషన్లు తీసుకొస్తే కొన్ని సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని ప్రైవేట్ రంగ సంస్థలు, పారిశ్రామిక వేత్తలు, ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రైవేట్ రంగంపై ప్రభుత్వం అధిక నియంత్రణ పెడితే ముఖ్యంగా పెట్టుబడులు తగ్గిపోతాయన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిభ, నైపుణ్యం ఆధారంగా ఉద్యోగాలు ఇవ్వాలన్న వారు అభిప్రాయపడుతున్నారు. కంపెనీల ప్రయోజనాలకు హాని కలిగే ప్రమాదం కూడా ఉందని భావిస్తున్నారు. మరి ప్రైవేట్ రంగం స్వేచ్ఛతో పనిచేసే వ్యవస్థ. దానిలో రిజర్వేషన్ల అమలు సాధ్యమేనా? ఇది పెట్టుబడిదారుల హక్కులకు విఘాతం కలిగించదా? సామర్థ్యాన్ని ప్రామాణికంగా చూసే ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు ప్రయోజనకరమా? అన్న అంశాలపై నిపుణులు లోతుగా చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వారంలోగా క్షమాపణ చెప్పాలి

లేవనెత్తారు. ఒకే కేంద్రానికి చెందిన అభ్యర్థులకు ఒకే విధమైన మార్కులు రావడం కూడా అనుమానాలకు తావిస్తోందన్నారు. మూడవ మూల్యాంకనాన్ని నిర్వహించలేదని, రెండవ రౌండ్ మూల్యాంకనాన్ని కూడా కాంట్రాక్ట్ సిబ్బందితో నిర్వహించారని, రెగ్యులర్ ప్రొఫెసర్‌లతో కాదని ఆయన ఆరోపించారు.

ఇది మ్యాచ్ ఫిక్సింగ్ జరిగి ఉండవచ్చనే అనుమానాలకు దారితీస్తోందన్నారు. ఫలితాలు రాకముందే కాంగ్రెస్ సోషల్ మీడియా ఖాతాలు ఎలా అంచనా వేయగలిగాయని ఆయన ప్రశ్నించారు. టీజీపీఎస్సీ నుండి సమాచారం లీక్ అయి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు టీజీపీఎస్సీ ద్వారా ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

కానీ, గ్రూప్-1 పరీక్షల 20,000 జవాబు పత్రాలను కూడా సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని విమర్శించారు. తెలంగాణలోని ప్రభుత్వ తెలుగు మీడియం పాఠశాలలను మూసివేయడం, గ్రూప్స్ సిలబస్ నుండి తెలుగు అకాడమీ పుస్తకాలను తొలగించడం ద్వారా ముఖ్యమంత్రి తెలుగు భాషను అవమానించారన్నారు. గ్రూప్-1 పరీక్షల అన్ని పేపర్లను తిరిగి మూల్యాంకనం చేయాలని, డేటా లీక్‌పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆయన ఆరోపణలపై స్పందించిన టీజీపీఎస్సీ తాజాగా పరువు నష్టం నోటీసులు పంపింది.

## వైఎస్ఆర్‌సీపీ రాజకీయ

# సలహా కమిటీ కన్వీనర్‌గా సజ్జల

అయితే అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డితో పాటు సజ్జల రామకృష్ణారెడ్డి తీసుకునే నిర్ణయాలతో పార్టీ కార్యక్రమాలు నడిచిపోయేవి. ఇప్పుడు పార్టీని బలోపేతం చేసే లక్ష్యంతో పీఏసీని ఏర్పాటు చేసినట్లుగా వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.

### మళ్లీ సజ్జలకే ప్రాధాన్యం
### - కోటరీ ఆరోపణలు వచ్చినా తగ్గని జగన్

పార్టీని నడిపించే ఈ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీకి సజ్జల రామకృష్ణారెడ్డిని ఇంచార్జ్ గా నియమించడం ఆసక్తికరంగా మారింది. జగన్మోహన్ రెడ్డి ఓ కోటరీలో ఉండిపోయారని.. ఆ కోటరీకి సజ్జల రామకృష్ణారెడ్డి నేతృత్వం వహిస్తారన్న ఆరోపణలు కొంత కాలంగా వస్తున్నాయి. అయితే జగన్మోహన్ రెడ్డి మాత్రం ఈ ఆరోపణలను పరిగణనలోకి తీసుకోలేదు. మళ్లీ సజ్జల రామకృష్ణారెడ్డికే ప్రాధాన్యం ఇచ్చారు. ఇప్పుడు పార్టీలోని ఆయన వ్యతిరేకులు ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

### పార్టీ వ్యవహారాలన్నీ ఇక సజ్జల గుప్పిట్లోకే

జగన్మోహన్ రెడ్డి ఎక్కువగా బెంగళూరుకే పరిమితమవుతున్నారు. వారంలో రెండు, మూడు రోజులు మాత్రమే తాడేపల్లి నివాసానికి వస్తున్నారు. పార్టీ వ్యవహారాల్లో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో సజ్జల రామకృష్ణారెడ్డినే మిగతా అన్ని విషయాలు చూసుకునేందుకు వీలుగా పీఏసీకి కన్వీనర్ పదవి ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రధాన సలహాదారుగా సజ్జల ఉన్నారు. పార్టీని, ప్రభుత్వాన్ని నడిపించడంలో ఆయన కీలక పాత్ర పోషించేవారు. అయితే ఆయన తీరు వల్లనే పార్టీ ఓడిపోయిందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

### విజయసాయిరెడ్డి లాంటి అసంతృప్తులు బయటకు వస్తారా.?

కోటరీ పేరుతో జగన్ కు అత్యంత సన్నిహితుడు అయిన విజయసాయిరెడ్డి పార్టీ వీడటంతో సజ్జల రామకృష్ణారెడ్డికి ఎదురు లేకుండా పోయింది. ఆయన పార్టీలో కీలక నేతగా ఉన్నారు. ఆయన చెప్పిందే వేదమని జగన్మోహన్ రెడ్డి కూడా ఆయనను కాదనలేని పరిస్థితి వచ్చిందన్న అభిప్రాయం వైసీపీలో వినిపిస్తోంది. విజయసాయిరెడ్డి ఉక్కపోత తట్టుకోలేక బయటకు వచ్చారు. ఇప్పుడు సజ్జలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ఇష్టం లేని మరికొంత మంది నేతలు కూడా బయటకు వస్తారన్న ప్రచారం జరుగుతోంది. జగన్ ను నేరుగా కలవడానికి నేతలకు అవకాశం లేదు. సజ్జల ద్వారానే జరగాలి. ఆయన తమను జగన్ వద్దకు పోనివ్వడం లేదని చాలా మంది ఫీలవుతున్నారు. వీరు బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

# దమ్ముంటే ఆ ఎంపీ ఎవరో చెప్పు

ఎంపీ డీకే అరుణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు, మీడియాతో మాట్లాడుతూ ఎంపీ డీకే అరుణ కేటీఆర్ ఆరోపణలు చేయడం కాదు, దమ్ముంటే ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెప్పాలని వారి పేరు వెల్లడించాలన్నారు. కేటీఆర్ ఆ ఎంపీ ఎవరో చెప్పకుండా ఓ ఎంపీ అంటూ గాలి మాటలు మాట్లాడితే సరిపోదని ఆమె తీవ్ర స్థాయిలో విమర్శించారు. రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరు ఒకటేనని అందుకే తమిళనాడు సీఎం స్టాలిన్ చెన్నైలో నిర్వహించిన సమావేశానికి వెళ్లారని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు. తమిళనాడు రాష్ట్రంలో స్టాలిన్ ఆయన కొడుకు ఉదయనిధి మాత్రమే అధికారంలో ఉండాలని అనుకుంటున్నారు అంటూ డీకే అరుణ విమర్శలు గుర్తించారు. ఇక దక్షిణాది పైన బీజేపీ దృష్టి సారించిందని డీకే అరుణ పేర్కొన్నారు. లోక్సభ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది మంది ఎంపీలు గెలిచామని గుర్తు చేశారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం ఉందని, ఏపీలో మళ్లీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఎంపీ డీకే అరుణ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి స్వతంత్రంగా అధికారంలోకి రాబోతుందని డీకే అరుణ పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో విజయ కేతనం ఎగుర వేసేది బిజెపి నేనని డీకే అరుణ స్పష్టం చేశారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక పరిణామం

గాంధీ, రాహుల్ గాంధీలకు 38 శాతం చొప్పున వాటా ఉంది. తాజాగా ఢిల్లీ, ముంబై, లక్నో నగరాల్లో ఉన్న ఏజేఎల్ ఆస్తులను ఈడీ గుర్తించింది.

వాటిని స్వాధీనం చేసుకునేందుకు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద చర్యలు చేపట్టింది. జప్తు చేయనున్న ఆస్తుల్లో ఢిల్లీలోని హెరాల్డ్ హౌస్ కూడా ఉంది. గతంలోనే ఈ ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తు చేసింది. అయితే, ఇప్పుడు వాటిని పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు సిద్ధమైంది. యంగ్ ఇండియన్ సంస్థ ఏజేఎల్ ఆస్తులను ఉపయోగించి రూ.18 కోట్ల నకిలీ విరాళాలు, రూ.38 కోట్ల నకిలీ అద్దెలు, రూ.29 కోట్ల నకిలీ ప్రకటనల ద్వారా అక్రమంగా డబ్బు సంపాదించిందని ఈడీ ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ జరిగిందని ఈడీ దాదాపు నిర్ధారణకు వచ్చింది. అందుకే పీఎంఎల్ఏ కింద ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది.

# ఈ నెల 14 నుంచి భూభారతి అమలు

భూభారతిని అమలు చేయనున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటికే మూడు మండలాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ప్రజల సలహాలు, సూచనలను స్వీకరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యంగా ఉండేలా భూభారతిని రూపొందించినట్లు చెప్పారు. ఈ పోర్టల్‌పై ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని, ఈ బాధ్యతలను కలెక్టర్లకు అప్పగించనున్నట్లు తెలిపారు.

### సాఫ్ట్వేర్ మార్చేందుకే 4 నెలలు

అయితే గత డిసెంబర్ నెలలో భూభారతిని తీసుకొచ్చిన ప్రభుత్వం పూర్తిస్థాయిలో సాఫ్ట్‌వేర్ మార్చేందుకు దాదాపు నాలుగు నెలలు పట్టినట్లు అధికారులు చెబుతున్నారు. చట్టం అమలుకు అవసరమైన నిబంధనలు కూడా రూపకల్పన కావడంతో చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈనెల 14 సాయంత్రం 5 గంటలకు హైటెక్ సిటీ శిల్పారామం వేదికగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూభారతిని ప్రజలకు అంకితం చేస్తారు. రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తీసుకొచ్చిన భూ భారతి చట్టాన్ని ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు.

# వక్ఫ్ చట్టంపై బెంగాల్‌లో ఆందోళనలు

భద్రతా సిబ్బందిపై నిరసనకారులు రాళ్లతో దాడి చేయడంతో, 110 మంది నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. జంగీపూర్‌లో తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తడంతో కేంద్ర బలగాలను రంగంలోకి దింపాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ నిరసనలపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇప్పటికే స్పందించారు.

### వక్ఫ్ చట్టాన్ని పశ్చిమ బెంగాల్‌లో అమలు చేయబోం

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టాన్ని పశ్చిమ బెంగాల్‌లో అమలు చేయబోమని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. వక్ఫ్ చట్టం మంగళవారం నుంచి అమలులోకి వచ్చిన నేపథ్యంలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో బెంగాల్‌లోని మాల్దా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ ప్రాంతాలలో నిరసనకారులు ఆందోళనలు నిర్వహించి రోడ్లను దిగ్బంధించారు. వారిని నిలువరించేందుకు ప్రయత్నించిన పోలీసులపై రాళ్ల దాడికి పాల్పడ్డారు.

ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ స్పందిస్తూ, ప్రతి జీవితం ఎంతో విలువైనదని, రాజకీయాల కోసం అల్లర్లకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. అల్లర్లకు పాల్పడేవారు సమాజానికి ప్రమాదకారులని, వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇలాంటి ప్రవర్తనను ఉపేక్షించేది లేదని ఆమె తేల్చి చెప్పారు. కొన్ని పార్టీలు రాజకీయ లబ్ధి కోసం మతాన్ని దుర్వినియోగం చేసే ప్రయత్నం చేస్తున్నాయని, అలాంటి చర్యలకు లొంగవద్దని సూచించారు. మతం అంటే మానవత్వం, నాగరికత, సామరస్యం అని ఆమె అన్నారు.

శాంతి, సామరస్యాన్ని కాపాడుకోవాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ చట్టాన్ని తాము చేయలేదని, వ్యతిరేకిస్తున్నవారు కేంద్ర ప్రభుత్వం వద్ద సమాధానం కోరాలని ఆమె సూచించారు. వక్ఫ్ చట్టాన్ని బెంగాల్‌లో అమలు చేయబోమని స్పష్టం చేశారు.

# జాతీయస్థాయిలో రోచిష్మతికి సిల్వర్ మెడల్

**మంగళగిరి:** గుంటూరు జిల్లా పెదకాకానికి చెందిన బిట్రా రోచిష్మతి మణిపూర్‌లో జరుగుతున్న బాలికల వెయిట్ లిఫ్టింగ్ పోటీలో నేషనల్ లెవెల్ లో సిల్వర్ మెడల్ సాధించింది. పదవ తరగతి చదువుతున్న రోచిష్మతి నేషనల్ స్కూల్ గేమ్స్ ఛాపింయన్ షిప్ 2024-25 పోటీలలో ఈ మెడల్ గెలుచుకుంది. రోచిష్మతిని పలువురు అభినందించారు.

# పద్మశ్రీ గ్రహీత వనజీవి రామయ్య కన్నుమూత

ఆయన మరణించినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆయన అసలు పేరు దరిపల్లి రామయ్య. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి ఆయన స్వస్థలం. విస్తృతంగా మొక్కలను నాటడం, వాటిని సంరక్షించడం, విత్తనాలు- మొక్కలను పంచడం వల్ల వనజీవి రామయ్యగా గుర్తింపు పొందారు. విద్యార్థి దశ నుంచే పర్యావరణం, మొక్కల పెంపకం పట్ల ఆసక్తి కలిగింది. జీవితాంతం దాన్ని కొనసాగించారు. 80 సంవత్సరాల వయస్సులోనూ విస్తృతంగా మొక్కలను నాటారు. కోటికిపైగా మొక్కలను నాటారు. సామాజిక అడవుల పెంపకం, అటవీ సంరక్షణ ప్రచారకర్తగా వ్యవహరించారు. పర్యావరణ రంగంలో ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ తొలిసారిగా 1995లో తొలిసారిగా కృషి సేవ అవార్డును అందుకున్నారు. 2017లో పద్మశ్రీ అవార్డు ఆయనను వరించింది. అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ గౌరవ డాక్టరేట్ సైతం ఆయన అందుకున్నారు. ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా చెట్లు నాటడాన్ని ఆయనకు అలవాటు. ఎప్పుడూ ఆయన జేబిలో వివిధ జాతుల మొక్కలకు చెందిన విత్తనాలు ఉండేవి. అనేక బంజరు భూములు.. ఆయన వల్ల హరిత వర్ణాన్ని సంతరించుకున్నాయి. మనిషి- ప్రకృతి ఎలా ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయో చెప్పడానికి వనజీవి రామయ్య జీవితం ఒక గొప్ప ఉదాహరణ. ఎలాంటి లాభాపేక్ష లేకుండా, నిస్వార్థ ఆయన సాగించిన సేవా కార్యక్రమాలు ఆయనను చిరస్మరణీయుడిని చేశాయి. తెలంగాణ ప్రభుత్వం 6వ తరగతి సాంఘిక శాస్త్రంలో రామయ్య జీవితం, వనజీవిగా ఆయన కృషిని పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టింది. మహారాష్ట్ర ప్రభుత్వం వనజీవి రామయ్య జీవితాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెట్టింది. అక్కడి తెలుగు విద్యార్థుల కోసం రామయ్య జీవితాన్ని పాఠ్యాంశంగా రూపొందించారు. 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తోన్నారు.

# అన్నాడీఎంకేతో కలిసి బీజేపీ పోటీ

**చెన్నై :** తమిళనాడు రాజకీయాలు శరవేగంగా మారిపోతున్నాయి. ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం ఉండగానే పూర్తి స్థాయి ఎన్నికల వాతావరణ ఆ రాష్ట్రంలో ఏర్పడింది. అన్నాడీఎంకే మళ్లీ ఎన్డీఏలో చేరింది. గత ఎన్నికల్లో బీజేపీ, అన్నాడీఎంకే కలిసి పోటీ చేశాయి. తర్వాత బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న అన్నామలై దూకుడుగా వెళ్లడంతో అన్నాడీఎంకే దూరం అయింది. ఇప్పుడు మళ్లీ అన్నామలైను తప్పించి అన్నాడీఎంకేను ఎన్డీఏలోకి బీజేపీ ఆహ్వానించింది. . పళనిస్వామితో చర్చల అనంతరం అమిత్ షా పొత్తు విషయాన్ని ప్రకటించారు. తమ కూటమి సీఎం అభ్యర్థిగా పళని స్వామి ఉంటారని తెలిపారు. పొత్తులకు ఎలాంటి షరతులు లేవన్నారు. ఈ పొత్తుకు ముందు తెలంగాణ బీజేపీ అధ్యక్షునిగా నైనార్ నాగేంద్ర అనే నేతను ఎంపిక చేసినట్లుగా అమిత్ షా ట్వీట్ చేశారు. నైనార్ నాగేంద్రన్ ఒక్కరే నామినేషన్ వేశారని ఆయననే తమిళనాడు అధ్యక్షుడిగా నియమించబోతున్నట్లుగా చెప్పారు. ఈ నైనార్ నాగేంద్రన్ అన్నాడీఎంకే పార్టీకి చెందిన సీనియర్ నేత. జయలలిత అన్నాడీఎంకేలో ఉన్నప్పుడు ఆమెకు నమ్మకస్తురాలిగా కీలక నేతగా ఉన్నారు. తిరునల్వేలిలో బలమైన నేతగా ఎదిగారు. 2001-2006 మధ్య జయలలిత, ఓ. పన్నీర్ సెల్వం నేతృత్వంలోని ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేశారు. జయలలిత మరణం తర్వాత బీజేపీలో చేరారు. వెంటనే బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా తిరునెల్వేలి నుండి అన్నాడీఎంకే మద్దతుతో గెలిచారు. ప్రస్తుతం బీజేపీ శాసనసభ్యుల నాయకుడిగా ఉన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులు ఉండాలంటే అన్నామలై బీజేపీ అధ్యక్షుడిగా ఉంటే సాధ్యం కాదని అన్నాడీఎంకే చీఫ్ పళనిస్వామి స్పష్టం చేయడంతో హడావుడికి ఆయనను తప్పించింది బీజేపీ హైకమాండ్. అన్నాడీఎంకే, విజయ్ టీవీకే పార్టీల మధ్య పొత్తును పొలిటికల్ స్ట్రాటజిస్ట్ ప్రశాంత్ కిషోర్ ప్రతిపాదించినట్లుగా ప్రచారం జరిగింది. అయితే పళనిస్వామికి సీఎం పోస్టు ఇవ్వాలన్న ప్రతిపాదన రావడంతో విజయ్ ఆసక్తి చూపలేదు. అదే సమయంలో బీజేపీ మళ్లీ అన్నాడీఎంకేను తమ కూటమిలోకి తెచ్చుకునేందుకు ప్రయత్నించింది. అన్నామలై మాత్రమే అడ్డమని పళని స్వామి చెప్పడంతో ఆ మేరకు ఆయనను తప్పించి మాజీ అన్నాడీఎంకే నేతకు చాన్సిచ్చి.. పొత్తులు ప్రకటించారు. దీంతో వచ్చే ఎన్నికల్లో తమిళనాడులో మూడు కూటముల పోరాటం ఖాయంగా కనిపిస్తోంది.

# జాతకం పిచ్చి
# ఇల్లు గుల్ల చేసింది





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాత్రికి రాత్రే కోటీశ్వరుడు కావాలనే కోరిక మనిషిని పిచ్చోళ్లను చేస్తుంది.కష్టపడందే కడుపు నిండదు ఇది సత్యం.అందరూ ఈ మాటను మరిచి మోసగాడి చేతిలో బలిపశువు అవుతారు.ఈ నేపథ్యంలో కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది.మీ జాతకం బాగాలేదని,శాంతి పూజలు చేయాలంటూ ఓ మహిళను నమ్మించి, పని కాకపోవడంతో బెదిరించి.అందిన కాడికి బంగారంతో ఉడాయించిన ఓ బురిడీ బాబాను కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. కాచిగూడ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ డీసీపీ నరసయ్య తో కలిసి ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి వివరాలను వెల్లడించారు.కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న గీత అనే మహిళ ఇటీవల భర్తను కోల్పోయింది.భర్త లెక్చరర్ గా పని చేసిన దిల్సుఖ్ నగర్ లోని వశిష్ఠ జూనియర్ కాలేజీలో రిసెప్షనిస్ట్ గా పని చేస్తుంది. గత ఏడాది భర్త మరణించడం, కూతురు ఎంబీబీఎస్ చదువుతుండటం,ఒకదాని వెంట ఇంకో సమస్యలు తలెత్తాయి.దీంతో ఆమె పనిచేస్తున్న కాలేజీ ప్రిన్సిపాల్ సూచన మేరకు గుంటూరుకు చెందిన అరిగెల శాంభశివుడు అలియాస్ గురిజీ శివస్వామిను దిల్సుఖ్ నగర్ లో కలిసింది.బాధిత మహిళ కూతురి జాతకం బాగాలేదని, ఆమె పెళ్లి అయ్యాక ఆత్మహత్య లేదా హత్యకు గురయ్యే అవకాశం ఉందని బురిడీ బాబా బెదిరించారు. శాంతి పూజలు చేస్తే దోషం నివారించవచ్చు అని దొంగ స్వామి తెలిపారు.దీనితో భయపడిన బాధిత మహిళ బురిడీ బాబాకు మొదట లక్ష 70 వేలు ముట్టజెప్పింది. ఇంకా పూజలు చేయాలనీ బెదిరిస్తూ ఆమె వద్ద నుండి 26 తులాల బంగారాన్ని తీసుకున్నాడు.అలాగే వాళ్ళు ఉంటున్న ఇంటి డాక్యుమెంట్ లను తీసుకొని , పూజ పేరిట శ్రీకాళహస్తికి తీసుకెళ్లి అక్కడ పూజ నిర్వహించాడు.ఈ సమయంలో బాధిత మహిళ గీతతో అసభ్యంగా ప్రవర్తించాడు.ఇది గమనించిన ఆమె కూతురు తిరిగి హైదరాబాద్ వచ్చాక వారి ఇంటి డాక్యుమెంట్ లను వెనక్కు తీసుకొని , వారు ఇచ్చిన బంగారాన్ని తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేసింది. బురిడీ బాబా హైదరాబాద్ నుండి పరారయ్యాడు.వేంటనే బాధిత మహిళ కాచిగూడ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కాచిగూడ ఇన్స్పెక్టర్ ఝూన్సీ , డిఐ సురేష్ ,ఎసై నరేష్ లు కేసు నమోదు చేసి,బురిడీ బాబా పై నిఘా పెట్టారు.ఈ నెల 12న తిరుపతి నుండి హైదరాబాద్ కు వచ్చిన శాంభశివుడును అదుపులోకి తీసుకొని విచారించారు. గతంలో ప్రేవేట్ ల్యాండ్ సర్వేయర్ గా పని చేసిన శాంభశివుడు అక్కడ వచ్చే డబ్బులు సరిపోక,ఈ బాబా అవతారం ఎత్తినట్లు విచారణలో తేలింది.అతని వద్ద నుండి 20.5 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు. రెండు తులాల బంగారం బ్యాంక్ లో తాకట్టు పెట్టారని, మిగిలిన బంగారం అమ్ముకున్నట్లు డీసీపీ విలేకరుల సమావేశంలో తెలిపారు.అతనిపై కేసు నమోదు చేసి,రిమాండ్ కు తరలించినట్లు వివరించారు. ప్రజలు ఇలాంటి బురిడీ బాబాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీసీపీ సూచించారు.

## చౌటుప్పల్‌లో ప్రమాదకరంగా రహదారులు

**- నాసిరకం డ్రైనేజీ నిర్మాణ పనులపై స్థానికుల కన్నెర్ర..**

**- వారంలో మూడు చోట్ల డ్రైనేజి లో కుంగిపోయిన వాహనాలు.**

**యాదాద్రి** చౌటుప్పల్లో నిర్మిస్తున్న సర్వీస్ రోడ్లపై డ్రైనేజీ స్లాబ్ల నిర్మాణం ప్రారంభమైనప్పటి నుండి నాణ్యతా లోపం స్పష్టంగా కనిపిస్తోంది. సిమెంట్, కంకర మరియు ఇతర నిర్మాణ సామగ్రిని సరైన నిష్పత్తిలో ఉపయోగించకపోవడం వల్ల ఈ స్లాబ్లు తక్కువ బరువును కూడా తట్టుకోలేకపోతున్నాయి.దీని కారణంగా ఇటీవల సిమెంట్ లోడ్తో వెళ్తున్న లారీతో పాటు, పలు నీటి ట్యాంకర్లు కూడా ఈ స్లాబ్లపై కుంగిపోయాయి. ఈ ఘటనలు రహదారి భద్రతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. నాణ్యత లేని పనులు చేసిన కాంట్రాక్టర్ తో అధికారులు అంటకాగారని స్థానికంగా తీవ్ర విమర్శలు వస్తున్నాయి.చౌటుప్పల్ పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు మరియు ఆసుపత్రికి చేరుకోవడానికి ఈ సర్వీస్ రోడ్డు ప్రధానమైన మార్గం. అంతేకాకుండా, తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటున్న పట్టణ ప్రజల కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. అయితే, బలహీనంగా నిర్మించిన డ్రైనేజీ స్లాబ్లు తరచూ కుంగిపోవడంతో నీటి సరఫరాకు కూడా అంతరాయం కలుగుతోంది.

## సురేష్ హత్య ఫోటోగ్రాఫర్ల నిరసన ర్యాలీ

**నల్గొండ** నల్గొండ జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి మణికంఠ కలర్ ల్యాబ్ ఓనర్ గద్దపాటి సురేష్ ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని నకిరేకల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.సురేష్ హత్యకు నిరసనగా జిల్లా వ్యాప్తంగా ఫోటోషాపులు బంద్ చేసి నిరసన ర్యాలీ చేపట్టామని వారు తెలిపారు. సురేష్ ను హత్య చేసిన నిందితులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ వ్యవస్థ నిందితుల పట్ల కఠినంగా వ్యవహరించి శిక్ష పడే విధంగా చూడాలని వారు కోరారు..

## తిరుమలలో మరో అపచారం..

**- శ్రీవారి దర్శనానికి పాదరక్షలతో మహా ద్వారం వరకు వచ్చిన భక్తులు.**

**తిరుమల** తిరుమలలో మరో అపచారం జరిగింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుండి పాదరక్షలు ధరించిన భక్తులు వచ్చారు. మూడు ప్రాంతాల్లో తనిఖీ చేసినా టీటీడీ విజిలెన్స్ గుర్తించలేదు. భద్రతా అధికారులు దారుణంగా విఫలమయ్యారు. తిరుమలలో వరుస అపచారాలు జరుగుతున్నా, టీటీడీ నిర్లక్ష్యం వహించడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఎంపీ ఈటలను కలిసిన

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**హైదరాబాద్** ఎంపీ నిధులనుండి కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఎంపీ ఈటల రాజేందర్ ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, తొమ్మిదిమంది కార్పొరేటర్లు కలిసారు. బాలాజీనగర్, అల్లాపూర్, ఓల్డ్ బోయినపల్లి తో పాటు పలు డివిజన్లలో రోడ్లు, డ్రైనేజీ పనులు, రైల్వే బ్రిడ్జిల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరారు.

## ఉలిక్కిపడ్డ నల్లగొండ టౌన్

**అతి కిరాతకంగా నరికి హత్య చేసిన గుర్తుతెలియని దుండగులు.**

**- టూ టౌన్ పోలీస్ స్టేషన్ కూతవేటు దూరం లోనే మర్డర్**





**నల్గొండ** గీతాంజలి కాంప్లెక్స్ మణికంఠ లేజర్ కలర్ ల్యాబ్ ఓనర్ సురేష్(37) ను గుర్తు తెలియని దుండగులు మాస్కులతో వచ్చి వేట కత్తులతో దాడి చేసి హతమార్చారు. గుండెల్లో పొడిచి మెడ పైన వేట కత్తులతో దాడి జరిపారు. దాడిని తప్పించుకునే ప్రయత్నం సురేష్ చేసారు. కుటుంబ కలహాల, పాత కక్షలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో టూటౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డిఎస్పి శివరాం రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని సిసి ఫుటేజ్ ను పరిశీలించారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలభిషేకం

**మేడ్చల్** అల్వాల్ సర్కిల్ జనప్రియ ప్రాంతంలో రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తూ నిధులు కూడా కేటాయించడంపట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మాజీ కౌన్సిలర్ డోలి రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అర్.వో.బి అనుమతులు తీసుకురావడానికి స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి అహర్నిశలు కృషి చేశారని కార్పొరేటర్లు విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ పలువురు టిఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లాలో విద్యుత్ షాక్ తో గిరిజన యువరైతు రామావత్ రమేష్ (35) మృతి చెందాడు.పుల్కల్ మండలం మిన్పూర్ తండాలో రెండు రోజుల క్రితం గాలి దుమారానికి విద్యుత్ వేర్లు తెగిపడ్డాయి.స్థానిక రైతులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో లైన్ ఆఫ్ చేశామని త్వరలోనే పునరుద్దరిస్తామని చెప్పి అధికారులు చేతులు దులుపుకున్నారు.అధికారులు లైన్ కట్ చేశామని చెప్పడంతో పొలం వద్దకు వెళ్ళిన రైతు రమావత్ రమేష్ తెగిపడ్డ తీగ కరెంట్ షాక్ తగిలి తన పొలంలోనే అక్కడిక్కడే మృతి చెందడం జరిగింది.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కుటుంబ సభ్యుల పిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే యువరైతు రామావత్ రమేష్ మృతి చెందాడని కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

## జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ ల వర్గపోరు

**జగిత్యాల** మాజీ మంత్రి జీవన్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గ పోరు పై ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ స్పందించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ 120 ఏళ్ల చరిత్ర కాంగ్రెస్ పార్టీది. కుటుంబ సభ్యులకే బేధాభిప్రాయాలు ఉంటాయి. మీడియా ఎదుట మాట్లాడుకునే అవకాశం ఇద్దరు నేతలు ఇవ్వద్దు. రేపు హైదరాబాద్ వెళ్లి పీసీసీ దృష్టికి తాజాగా జరిగిన పరిణామాలను తీసుకెళ్లి సమస్యను పరిష్కారం అయ్యేలా చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువ.

పదేళ్ల రాచరిక పాలనను అంతముందించి ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారు. అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తల పోరాట ఫలితమే. ఇద్దరి మధ్య సమన్వయం కల్పించేందుకు పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ కు నివేదిస్తా. మీడియా కసంయమనం పాటించాలి. గోరంతను కొండత చేయవద్దని కోరుతున్నానని అన్నారు. పదవుల కోసం ఫాం హౌజ్ లో కేటీఆర్, హరీష్ రావు తన్నుకున్నారు . వంద ఏళ్ల కాంగ్రెస్ పార్టీ లో స్వేచ్ఛ, స్వాతంత్రం ఎక్కువగా ఉంది. తాజా పరిణామాలను హై కమాండ్ కు నివేదిస్తానని అన్నారు.

## దుమ్ము రేపుతున్న తెలుగు డైరక్టర్లు..

**హైదరాబాద్ :** ఇండియన్ చిత్ర పరిశ్రమ ఇప్పుడు కొత్త పుంతలు తొక్కుతోంది. అత్యాధునిక టెక్నాలజీ, భారీ బడ్జెట్ ని ఉపయోగించి ప్రపంచ స్థాయి సినిమాలు తెరకెక్కించడానికి ముందడుగు వేస్తోంది. ఓవైపు జక్కన్న మహేష్ బాబుతో కలిసి ఆఫ్రికన్ ఫారెస్ట్ అడ్వెంచర్ తో వరల్డ్ వైడ్ ఆడియన్స్ ని ఆకట్టుకోవడానికి సిద్ధమవుతుంటే, మరోవైపు పాన్ ఇండియా స్టార్ యష్ ఇండియన్ రామాయణాన్ని ప్రపంచ తెరపై చూపించడానికి రెడీ అవుతున్నారు. ఇప్పుడు అట్లీ ఓ సైన్స్ ఫిక్షన్ సినిమాతో సౌత్ సినిమాను చూసి ప్రపంచమే గర్వపడే స్థాయికి తీసుకెళ్తాను అంటూ అల్లు అర్జున్ హాలీవుడ్ రేంజ్ మూవీకి అడుగులు వేస్తున్నారు. అయితే ఈ సినిమాల కోసం హీరోలు ఎంత రెమ్యూనరేషన్ తీసుకుంటున్నారు? అనేది ఎప్పటికప్పుడు హాట్ టాపిక్కే. కానీ అవే సినిమాలకు దర్శకులు తీసుకుంటున్న పారితోషకం ఎంత ? ఇండియాలోనే హయ్యెస్ట్ పెయిడ్ డైరెక్టర్స్ ఎవరు? అనే విషయాలను ఆరా తీస్తే... అందులో టాప్ 5 హయ్యెస్ట్ పెయిడ్ పాన్ ఇండియా డైరెక్టర్స్ లో మనోళ్లే నలుగురు ఉండడం విశేషం. అందులోనూ టాలీవుడ్ దర్శకులే ముగ్గురు. జక్కన్న ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి 'ఎస్ఎస్ఎంబీ 29' మూవీతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా బడ్జెట్ 1000 కోట్లు అని ప్రచారం జరుగుతుంది. ఇక ఓటమన్నదే ఎరగని జక్కన్న ప్రస్తుతం ఒక్కో సినిమాకు 200 కోట్లు పారితోషకంగా తీసుకుంటున్నట్టు సమాచారం. తెలుగు సినిమా కీర్తి కిరీటంలో ఆస్కార్ ను సైతం తెచ్చి పెట్టిన ఘనత డైరెక్టర్ రాజమౌళిది. అందుకే ఆయన సినిమాల విషయంలోనే కాదు రెమ్యూనరేషన్ విషయంలోనూ నెంబర్ వన్ గా ఉన్నారు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ బాక్స్ ఆఫీస్ ను షేక్ చేయడంలో మాత్రం దిట్ట డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా. రీసెంట్ గా 'యానిమల్' సినిమాతో ఏకంగా 900 కోట్లను కొల్లగొట్టిన ఈ డైరెక్టర్ ప్రస్తుతం ఒక్కో సినిమాకు 100 నుంచి 150 కోట్లు రెమ్యూనరేషన్ గా అందుకుంటున్నట్టు తెలుస్తోంది. ఇక ఇప్పుడు సందీప్ రెడ్డి వంగా రెబల్ స్టార్ ప్రభాస్ తో 'స్పిరిట్' సినిమాకు సిద్ధమవుతున్నారు. తమిళ డైరెక్టర్ అట్లీ ఈ హయ్యెస్ట్ పెయిడ్ పాన్ ఇండియా డైరెక్టర్స్ లిస్టులో టాప్ 3లో ఉన్నారు. 100% సక్సెస్ రేట్ తో దూసుకెళ్తున్న ఈ డైరెక్టర్ ఇప్పటిదాకా తెరకెక్కించింది కేవలం 6 సినిమాలు మాత్రమే. మెర్సల్, బిగిల్, జవాన్ వంటి బ్లాక్ బస్టర్ సినిమాలతో అట్లీ రేంజ్ మరింతగా పెరిగింది. 2023లో రిలీజ్ అయిన 'జవాన్' మూవీ ఈ డైరెక్టర్ కెరీర్ కి కు కీలక మలుపుగా మారింది. ఈ సినిమా ఏకంగా ప్రపంచ వ్యాప్తంగా ఒక రూ. 1100 కోట్లకు పైగా కలెక్షన్స్ కొల్లగొట్టి సంచలనం సృష్టించింది. ఇక జవాన్ తర్వాత చిన్న బ్రేక్ తీసుకున్న అట్లీ ఇప్పుడు అల్లు అర్జున్ తో సినిమాకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమా కోసం ఆయన ఏకంగా 100 కోట్ల పారితోషికం అందుకుంటున్నట్టు టాక్ నడుస్తోంది. ఆ తర్వాత స్థానంలో హిందీ డైరెక్టర్ రాజ్ కుమార్ హిరానీ ఉన్నారు. ఆయన రెమ్యూనరేషన్ ఒక్కో సినిమాకు 80 కోట్లు.

ఈ లిస్టులో క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ ఐదవ స్థానంలో ఉన్నారు. అల్లు అర్జున్ తో ఆయన రూపొందించిన 'పుష్ప 2' అయితే ఏకంగా 1800 కోట్లు కొల్లగొట్టి, పాన్ ఇండియా హీరోలకి కొత్త టార్గెట్ ని ఇచ్చింది. సుకుమార్ ఒక్కో సినిమాకి ప్రస్తుతం 75 కోట్లు రెమ్యూనరేషన్ గా అందుకుంటున్నారని సమాచారం.

## యూపీఐ చెల్లింపులకు తికమక..

**- నిలచిపోయిన సేవలు..అల్లాడిపోయిన జనం**

**హైదరాబాద్ :** యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ లో శనివారం టెక్నికల్ ప్రాబ్లం రావడంతో డిజిటల్ పేమెంట్స్ నిలిచిపోయాయి. భారతదేశంలో చాలా మంది వినియోగదారులు డిజిటల్ చెల్లింపులకు వీలుకావడం లేదని రిపోర్ట్ చేస్తున్నారు. పేటీఎం, ఫోన్ పే , గూగుల్ పే డిజిటల్ పేమెంట్ యాప్‌లు పనిచేయడం లేదని వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో యూపీఐ చెల్లింపులలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు తెలుస్తోందిమధ్యాహ్నం 12 గంటల సమయానికి సమస్య మరింత పెరిగింది. ఆ సమయంలో ఏకంగా 1200 మంది యూపీఐ చెల్లింపులపై రిపోర్ట్ చేశారు. 66 శాతం యూజర్లకు పేమెంట్ చేసే సమయంలో సమస్య తలెత్తినట్లు పేర్కొన్నారు. మరో 34 శాతం మంది యూజర్లకు ఫండ్ ట్రాన్స్‌ఫర్ కావడం లేదని రిపోర్ట్ చేశారు. ఇటీవల మార్చి నెలాఖరులలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ ఉన్న యూపీఐ వినియోగదారుల టెక్నికల్ ప్రాబ్లమ్ తో పేమెంట్స్ చేయలేకపోయారని తెలిసిందే.షాపింగ్ మాల్స్, బిల్ పేమెంట్స్, మనీ ట్రాన్స్‌ఫర్ ఇలా ఏదైనా సరే.. టెక్నికల్ ప్రాబ్లమ్ కారణంగా యూపీఐ పేమెంట్స్ నిలిచిపోయాయి. దాంతో సోషల్ మీడియాలో నెటిజన్లు విపరీతంగా పోస్టులు పెడుతున్నారు. వీకెండ్ కదా అని షాపింగ్ కు వెళ్లి పేమెంట్స్ అవ్వక, ఇటు జేబులో నగదు లేక ఇబ్బందులు పడుతున్నట్లు యూపీఐ యూజర్లు రిపోర్ట్ చేస్తున్నారు.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో పనిచేసే నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రూపొందించిన తక్షణ చెల్లింపు వ్యవస్థను యూపీఐగా చెప్పవచ్చు. దీని ద్వారా ఫోన్ పే, పేటీఎం, గూగుల్ పే లాంటి డిజిటల్ పేమెంట్ యాప్‌ల ద్వారా ఎలాంటి ఛార్జీలు లేకుండా మొబైల్ నెంబర్‌కు, బ్యాంకు ఖాతాలకు క్షణాల్లో నగదు బదిలీ చేయవచ్చు. షాపింగ్ మాల్స్, చిన్న షాపులలో, ఎలాంటి కొనుగోళ్లు చేయాలన్నా యూపీఐ ద్వారా చెల్లింపులు జరుగుతున్నాయి. అయితే యూపీఐ ఎందుకు డౌన్ అయిందనే దానిపై ఇంకా ఎలాంటి సమాచారం లేదు., యూపీఐ ప్లాట్‌ఫాంల నుంచి అధికారిక ప్రకటన కూడా రాలేదు. దాంతో నగదు చెల్లింపుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మనీ ట్రాన్స్‌ఫర్ బదులు నగదు ప్రత్యామ్నాయ చెల్లింపులకు నగదు అందుబాటులో ఉంచుకోవాలని వినియోగదారులకు సూచించారు.

### ప్రైవేటుకు దీటుగా..

## ప్రభుత్వ కాలేజీలు

**విజయవాడ :** ప్రభుత్వ జూనియర్ కాలేజీలను ప్రైవేటు కాలేజీలకు ధీటుగా తీర్చిదిద్దుతామనే విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సంకల్పం కార్యరూపం దాలుస్తోంది. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనితీరులో గణనీయమైన మార్పు వచ్చింది. ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ఫలితాలే ఇందుకు నిదర్శనం. గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం గణనీయంగా పెరిగింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ప్రమాణాల పెంపునకు మంత్రి నారా లోకేష్ తీసుకున్న చర్యలే ఇందుకు కారణం.ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గత పదేళ్లలో ఎన్నడూలేని విధంగా విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఇంటర్మీడియట్ రెండో ఏడాదిలో గత పదేళ్ల కంటే రికార్డు స్థాయిలో ఈ ఏడాది అత్యధికంగా 69 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి ఏడాది పరీక్షల్లో గత పదేళ్లతో పోలిస్తే రెండో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఈ ఏడాది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థుల్లో అత్యధికంగా 47 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ, ప్రైవేటు మొత్తంగా ఇంటర్మీడియట్ ఫలితాలు చూసుకుంటే గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో అత్యధికంగా 70శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. రెండో ఏడాదిలో రికార్డు స్థాయిలో అత్యధికగా 83 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లాల పరంగా చూసుకుంటే ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో పార్వతీపురం మన్యం జిల్లాలో అత్యధికంగా 70శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అత్యల్పంగా విశాఖపట్నం జిల్లాలో 34శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇంటర్మీడియట్ రెండో ఏడాదిలో అత్యధికంగా పార్వతీపురం మన్యం జిల్లాలో 81 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. అత్యల్పంగా విశాఖపట్నం జిల్లాలో 55శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇంటర్మీడియట్ ఒకేషనల్ లోనూ గత పదేళ్లతో పోలిస్తే రికార్డు స్థాయిలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల విషయానికి వస్తే ఇంటర్మీడియట్ ఒకేషనల్ మొదటి ఏడాదిలో గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో అత్యధికంగా 64శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ ఒకేషనల్ రెండో ఏడాదిలో గత పదేళ్లలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో అత్యధికంగా 82శాతం ఉత్తీర్ణత నమోదైంది.విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనితీరులో గణనీయమైన మార్పు చోటుచేసుకుంది. ఫలితంగా రికార్డు స్థాయిలో ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణతా శాతం పెరిగింది. వైసీపీ హయాంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ రద్దు చేసింది. నారా లోకేష్ గారు బాధ్యతలు చేపట్టిన తర్వాత సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పేరుతో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందించడం జరిగింది. అదేవిధంగా ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేయడం జరిగింది. ఐదేళ్ల తర్వాత 2024 ఏడాదిలో 217 మంది ప్రిన్సిపల్స్ కు ప్రమోషన్లు ఇవ్వడం జరిగింది. 2024 ఏడాది అక్టోబర్ నుంచి సెంట్రలైజ్డ్ అసెస్ మెంట్ చేయడం జరిగింది. అంతర్గత పరీక్షల్లో విద్యార్థుల ఫలితాల ఆధారంగా ఉపాధ్యాయుల పనితీరును సమీక్షించడంతో పాటు విశ్లేషించడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల పనివేళలను ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పెంచడం జరిగింది. వంద రోజుల కార్యక్రమాన్ని రూపొందించి వెనుకబడిన విద్యార్థులను కేటగిరీలుగా విభజించడంతో పాటు స్టడీ మెటీరియల్ అందించి వారికి వెన్నుదన్నుగా నిలవడం జరిగింది. మూడు పేరెంట్ టీచర్ మీటింగ్ ల నిర్వహణతో పాటు విద్యార్థులందరికీ ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడం జరిగింది. జరుగుతున్న సిలబస్ పై వాట్సప్ గ్రూప్ ను ఏర్పాటుచేసి విద్యార్థుల తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించడం జరిగింది. టేక్ కేర్ వ్యవస్థను ఏర్పాటుచేసి విద్యార్థుల అభ్యసన ఫలితాలు, అటెండెన్స్ బాధ్యతలను అప్పగించడం జరిగింది. మంత్రి నారా లోకేష్ చొరవతో ఇంటర్ కాలేజీల్లో సంస్కరణలు తీసుకురావడం ద్వారా విద్యార్థుల ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది.

## ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలే టాప్

**విజయవాడ :** ఏపీలో ఇంటర్ బోర్డ్ ఎగ్జామ్ ఫలితాలను మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. ఫలితాలలో అమ్మాయిలే పైచేయి సాధించారు. ఇంటర్ సెకండియర్ లో 83 శాతం మంది పాస్ కాగా, ఫస్టియర్ పరీక్షలలో 70 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఇదే సమయంలో ఫెయిల్ అయిన విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలపై అప్‌డేట్ ఇచ్చారు. మే 12 నుంచి ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు నిరాశ చెందవద్దని, వచ్చే నెలలో నిర్వహించనున్న సప్లిమెంటరీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వాలని సూచించారు. ధైర్యంగా ఉండాలని, స్కోర్ చేయడానికి మళ్లీ ప్రిపేర్ అయి మంచి మార్కులతో పాస్ కావాలని ఆకాంక్షించారు.

ఏపీలో ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ పరీక్షల ఫలితాలలో అమ్మాయిలే పైచేయి సాధించారు. ఇంటర్ బోర్డ్ ఎగ్జామ్స్ ఫలితాలలో గత 10 పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదు కావడంపై మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఫస్టియర్ లో 70% విద్యార్థులు శాతం పాస్ కాగా, రెండో సంవత్సరంలో 83% మంది ఉత్తీర్ణత సాధించారు.

**ఫస్టియర్ పాస్ పర్సంటేజీ..** 4,87,295 మంది ఇంటర్ ఫస్టియర్ పరీక్షలకు హాజరుకాగా, 3,42,979 మంది పాసయ్యారు. ఫస్టియర్ ఒకేషనల్‌లో 38,553 మంది పరీక్షలకు హాజరుకాగా, వీరిలో 23,991 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఓవరాల్ గా చూస్తే 70 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. ఒకేషనల్ లో అయితే 62 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

**సెకండియర్ పాస్ పర్సంటేజీ..** ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులు 83 శాతం పాస్ అయ్యారు. సెకండియర్ లో 4,22,030 మంది విద్యార్థులు ఎగ్జామ్ హాజరుకాగా, 3,51,521 మంది పాసయ్యారు. ఒకేషనల్ విద్యార్థులలో 33,289 మంది పరీక్ష రాయగా, 25,707 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ విద్యార్థులలో 77 శాతం పాస్ అయ్యారని మంత్రి లోకేష్ వెల్లడించారు. ఫస్టియర్‌లో అమ్మాయిలు 75 శాతం పాస్ కాగా, బాలురు 66 శాతం పాసయ్యారు. ఫస్టియర్ ఒకేషనల్ లో అయితే అమ్మాయిలు 71 శాతం పాస్ కాగా, బాలురు 50 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ లో అమ్మాయిలు 86 శాతం పాస్ కాగా, అబ్బాయిలు 80 శాతం పాసయ్యారు. ఒకేషనల్ లో అమ్మాయిలు 84 శాతం పాస్ కాగా, అబ్బాయిలు 67 శాతం ఉత్తీర్ణత సాధించారు

### సర్వంగ సుందరంగా

## తాడ్ బన్ హనుమాన్ ఆలయం

**సికింద్రాబాద్ :** హనుమాన్ జయంతి పురస్కరించుకొని తాడ్ బండ్ హనుమాన్ దేవాలయాన్ని సర్వంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం నుండే పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ప్రత్యేక పూజలు అభిషేకాలు హనుమాన్ చాలీసా పారాయణాలతో తాడ్ బండ్ హనుమాన్ దేవాలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆంజనేయ స్వామి దర్శనం నిమిత్తం భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా ఆలయ అధికారు లు అన్ని ఏర్పాటు చేశారు.. ఆలయ ప్రాంగణమంతా జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగుతుంది. ఆలయ పరిసర ప్రాంతాలలో రామలక్ష్మణుల సమేత హనుమంతుడి విశేష అలంకరణ తో పాటు విద్యుత్ దీపాల వెలుగులు అందరినీ ప్రత్యేకంగా ఆకర్షిస్తున్నాయి. రకరకాల సెట్టింగులతో కూడిన విద్యుత్ దీపాల కాంతులతో తాడ్బండ్ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణం మెరిసిపోతోంది.. ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయ నిర్వహణ అధికారి అంబుజ ఆధ్వర్యంలో అన్ని విధాలా వసతులు సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్ల ఏర్పాటు తో పాటు స్వామివారి దర్శనం కలిగే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నారు.

## తాడ్ బండ్ దేవాలయంలో ఏర్పాట్లు

**సికింద్రాబాద్** సీపీ సివి అనంద్ సికింద్రాబాద్ లోని తాడ్బండ్ హనుమాన్ దేవాలయానికి చేరుకున్నారు. అక్కడి ఏర్పాట్లను, బందోబస్తును పర్యవేక్షించారు. భక్తులకు, శోభాయాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బారికేడ్ల ఏర్పాట్లలో, క్యూ లైన్ లను కంట్రోల్ లో తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆలయ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## అపార్ట్ మెంట్‌లో అగ్ని ప్రమాదం

**- ఐదుగురిని రక్షించిన ఫైర్ సిబ్బంది**



**ఏలూరు జిల్లా** ఓవైపు దట్టమైన పొగ మరోవైపు మంటలు ..అపార్టె మెంట్ లో చిక్కుకున్న వారిని ఏలూరు డి ఎఫ్ ఓ రత్నబాబు, ఫైర్ ఆఫీసర్ రామకృష్ణ సిబ్బందితో కలిసి ఐదుగురిని రక్షించి క్రింద సురక్షిత ప్రాంతంలో తరలించారు. ఈ ఘటన ఏలూరు నగరంలోని శాంతినగర్ ఏడో రోడ్ లోని హిమనీ అపార్ట్మెంట్స్ ఫోర్ బి ఫ్లాట్లో చోటుచేసుకుంది. ఆస్తి నష్టం 10 నుంచి 15 లక్షల వరకు ఉంటుందని ప్రాథమిక అంచనాకు ఫైర్ సిబ్బంది వచ్చారు. ఈ ఫైర్ రెస్క్యూ లో ఏలూరుజిల్లా డిఎఫ్ఓ రత్నబాబు ఏలూరు ఫైర్ ఆఫీసర్ రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు స్థానిక అపార్ట్మెంట్ వాసులు అభినందించారు

## జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి




**ఏలూరు జిల్లా :** జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని ,దాడులు చేసిన వారిపై వెంటనే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా ఏపీయూడబ్ల్యూజే శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఏలూరు నగరంలోని ఫైర్ స్టేషన్ నుండి ఏలూరు డిఎస్పీ కార్యాలయం వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని, మీడియా గొంతు నొక్కాలని ప్రయత్నిస్తే రాజ్యాంగం జర్నలిస్టులకు కల్పించిన హక్కును కాలరాసినట్లే అంటూ నినాదాలు చేశారు. రెండో పట్టణ సిఐ అశోక్ కుమార్కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు ఏలూరు జర్నలిస్టులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

### అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని

# ఆదుకుంటాం:గొట్టిపాటి లక్ష్మీ

**ప్రభుత్వానికి నివేదిక పంపుతాం**



దర్శి(ప్రశ్న న్యూస్) ఎర్రఓబనపల్లి లోని బీర తోట రైతులను, చందలూరు గ్రామంలోని బొప్పాయి పంట రైతులను దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పార్టీ లక్ష్మి ఈ సందర్భంగా పంటలను పరిశీలించి, రైతులను అగ్రికల్చర్, పంచాయతీ సెక్రెటరీ అధికారులతో పాటు పరామర్శించారు. ఈ సందర్భంగా డా లక్ష్మీ మాట్లాడుతూ అనుకోని వర్షాల కారణంగా గత రెండు రోజులు క్రితం గాలివానకు దర్శి నియోజకవర్గంలో బొప్పాయి, బీర, పొగాకు, మిర్చి, కంది పంటల కు అపార నష్టం సంభవించడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా రైతులతో పంట నష్టాలపై వివరాలను తెలుసుకున్నారు. వ్యవసాయ అధికారులకు వెంటనే పంట నష్టాలు అంచనాలు వేసి జిల్లా కలెక్టర్ కి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆమె కోరారు. గాలివానకు నష్టపోయిన ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకునేందుకు ప్రయత్నిస్తానని డాక్టర్ లక్ష్మీ హామీ ఇచ్చారు. జరిగిన నష్టం అంచనాలపై అధికారుల నుండి నివేదికలు అందుకొని సంబంధిత ఫోటోలతో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడు ని కూడా కలిసి రైతుల న్యాయం జరిగేందుకు కృషి చేస్తానన్నారు. పంట బీమా అమలయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు ఇలాంటి విపత్తులు జరగడం చాలా బాధాకరమన్నారు. ఏది ఏమైనా కూటమి ప్రభుత్వంలో రైతులు అన్ని విధాల అండగా ఉంటామని ఆమె వివరించారు. పండిన పంటకు కూడా గిట్టుబాటు ధర లభించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎర్రబనపల్లి, చందలూరు గ్రామ రైతులు మండల నాయకులు సానే సుబ్బయ్య, చిన్నా, జనసేన నాయకులు పుప్పాల పాపారావు, టిడిపి జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వేగంగా హై స్పీడ్ ట్రైన్స్...

**గాంధీనగర్ :** గత కొన్నేళ్లుగా భారత రైల్వే వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వందే భారత్, హై స్పీడ్ రైల్, మెట్రో వంటి అత్యాధునిక రైళ్లు ఒక్కొక్కటిగా పట్టాలపైకి ఎక్కి ప్రయాణికులకు సౌకర్యవంతమైందే కాకుండా వేగవంతమైన ప్రయాణాన్ని అందిస్తున్నాయి. ఢిల్లీ నుండి వారణాసి దూరం 840 కి.మీ. ప్రస్తుతం ఈ మార్గంలో రైలులో ప్రయాణించడానికి దాదాపు 12 గంటలు పడుతుంది. ఢిల్లీ-వారణాసి హై స్పీడ్ రైలు కారిడార్ పనులు 2029 నాటికి పూర్తవుతాయి. దీని మొత్తం వ్యయం రూ.43 వేల కోట్లుగా అంచనా వేస్తున్నారు. అయితే వారణాసి నగరం వరకు ఈ మార్గంలో పనులు పూర్తయిన తర్వాత, ఈ మార్గంలో ప్రతిరోజూ 18 రైళ్లు నడుస్తాయని తెలుస్తోంది. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల మధ్య ప్రతి 47 నిమిషాలకు ఒక బుల్లెట్ రైలు నడుస్తుంది. ఢిల్లీ నుండి వారణాసితో సహా ఉత్తరప్రదేశ్‌లోని అనేక నగరాలకు చేరుకోవడం సులభం అవుతుంది.అంతేకాకుండా దేశవ్యాప్తంగా ప్రధాన రైల్వే స్టేషన్లను ఎయిర్‌పోర్టుల తరహాలో అభివృద్ధి చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఈ నేపథ్యంలోనే దేశంలో బుల్లెట్ రైళ్లు పరుగులు తీయనున్నాయి. ముందుగా ముంబై-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైల్వే కారిడార్ శరవేగంగా రూపుదిద్దుకుంటోంది. ఈ క్రమంలోనే భారతదేశ తొలి హైస్పీడ్ రైలు తయారీకి రంగం సిద్ధం అయింది.ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసి నుండి రాజధాని న్యూఢిల్లీకి బుల్లెట్ రైలును నడపడానికి భారత ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఢిల్లీ నుండి దాదాపు 840 కి.మీ దూరంలో ఉన్న వారణాసికి ప్రయాణం అంత సులభం కాదు. రైలు అయినా, బస్సు ప్రయాణం అయినా, రోడ్డు ప్రయాణం అయినా, వారణాసి చేరుకోవడం అలసిపోయేలా చేస్తోంది. విమాన ఛార్జీలు ఖరీదైనవి కాబట్టి, అందరూ దీనిని ఉపయోగించుకోలేరు. ఇప్పుడు బుల్లెట్ రైలులో కేవలం మూడున్నర గంటల్లోనే ప్రయాణాన్ని పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.బుల్లెట్ రైలు ఉత్తరప్రదేశ్‌కు ఒక వరం లాంటిది.

మీడియా కథనాల ప్రకారం, ఢిల్లీ నుండి వారణాసి వరకు బుల్లెట్ రైలు త్వరలో పరుగులు పెట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే ఢిల్లీ-వారణాసి మధ్య ప్రయాణాన్ని కేవలం మూడున్నర గంటల్లో పూర్తి చేయవచ్చు. రెండు నగరాల మధ్య 12 స్టేషన్లు ఉంటాయి. ఈ రైలు ఢిల్లీలోని హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్ నుండి ప్రారంభమై నోయిడా సెక్టార్ 146, జెవార్ విమానాశ్రయం, మథుర, ఆగ్రా, ఎటావా, కన్నౌజ్, లక్నో, రాయ్ బరేలి, ప్రతాప్‌గఢ్, ప్రయాగ్‌రాజ్, భదోహి మీదుగా వారణాసిలోని మండుదిహ్ స్టేషన్‌కు వెళ్తుంది.బుల్లెట్ రైలు కోసం ఢిల్లీలోని సరాయ్ కాలే ఖాన్‌లో కొత్త భూగర్భ స్టేషన్‌ను నిర్మిస్తున్నారు. దీని కోసం 15 కి.మీ సొరంగం సిద్ధం చేస్తున్నారు. అదే సమయంలో, యూపీ రాజధాని లక్నోలోని బుల్లెట్ రైలు స్టేషన్ అవధ్ క్రాసింగ్ సమీపంలో ఉంటుంది. ఈ స్టేషన్ అమౌసి విమానాశ్రయం, చార్‌బాగ్ రైల్వే స్టేషన్ మధ్య నిర్మించనున్నారు.

# వనజీవి' రామయ్య స్ఫూర్తిని కొనసాగిస్తాం

**- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**విజయవాడ** వనజీవి రామయ్య మృతి పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంతాపం వ్యక్తం చేసారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఆరు దశాబ్దాలుగా అలుపెరుగని కృషి చేసి, సుమారు కోటి మొక్కలు నాటిన పద్మశ్రీ 'వనజీవి' రామయ్య కన్నుమూశారని తెలిసి చింతించాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. వృక్షో రక్షతి రక్షితః అనే పెద్దల మాటలోని వాస్తవాన్ని ప్రజలకు తెలియచేసేందుకు రామయ్య పడ్డ తపన సమాజానికి ఎంతో మేలు చేస్తోంది. తొలకరి చినుకులుపడగానే మొక్కలు నాటుతూ, విత్తనాలు జల్లుతూ పచ్చదనం పెంచడానికి రామయ్య, ఆయన సతీమణి చేసిన వన యజ్ఞం ఎన్నో తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందిస్తుంది. రామయ్య కి ఓ సందర్భంలో ప్రమాదం చోటు చేసుకొంటే ఆసుపత్రిలో ఉండగా పరామర్శించాను. అప్పుడు కూడా పర్యావరణ పరిరక్షణ గురించి మాట్లాడారు. రామయ్య స్ఫూర్తిని కొనసాగిస్తూ, పచ్చదనం పెంపునకు కృషి చేయడంతోపాటు... పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తాము. 'వనజీవి' రామయ్య కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని అన్నారు.

## రామయ్య మరణం

# తీరని లోటు

**హైదరాబాద్** వనజీవి రామయ్య మృతిపట్ల సీఎం రేవంత్ సంతాపం వ్యక్తం చేసారు. వనజీవి రామయ్య మరణం సమాజానికి తీరని లోటు. పర్యావరణం లేనిదే మానవ మనుగడ సాధ్యం కాదు. పర్యావరణ పరిరక్షణలో అయన సమాజాన్ని ప్రభావితం చేశారు. దరిపల్లి రామయ్య వనజీవి రామయ్యగా మారారని అన్నారు.

# 27కిలో మీటర్లు,లక్షలాది జనం

**హైదరాబాద్** కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి జెండా ఊపి శోభాయాత్రను కమలానంద భారతి స్వామి ప్రారంభించారు.కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమై కోటి మీదుగా ప్రధాన ర్యాలీ తో కలసి తాడ్ బంద్ వీర హనుమాన్ దేవాలయం వరకు శోభయాత్ర ఉంటుందని విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కేంద్రీయ అధికార ప్రతినిధి డాక్టర్ శశిధర్ తెలిపారు.హిందువులు ఐక్యత పెంపొందించడానికి దేవాలయాల వ్యవస్థను,గోమాతను రక్షించుకోవడానికి ఒక సంఘటిత శక్తిగా హిందూ ధర్మాన్ని కాపాడడానికి ఈ శోభ యాత్ర జరుగుతుందని స్వామీజీ కమలానంద భారతి తెలిపారు.ఈ శోభాయాత్ర భాగ్యనగర్ కి ఒక సంస్కృతి కి ప్రతిక అని శశిధర్ తెలిపారు. దేశద్రోహులకు,మతోన్మాద వ్యక్తులకు భారతదేశంలో స్థానం లేదని శశిధర్ తెలిపారు.

# గైనకాలజికల్ సొసైటీ

# గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సినేషన్ శిబిరం

-వ్యాక్సినేషన్ డ్రైవ్ ప్రారంభించిన జగిత్యాల ఐఎంఏ, గైనకాలజికల్ సొసైటీ

-సర్వైకల్ క్యాన్సర్ ముక్త్ భారత్ లక్ష్యం : ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డా గూడూరి హేమంత్

-సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ప్రతి మహిళ వ్యాక్సిన్ తీసుకోవాలి : గైనకాలజికల్ సొసైటీ అధ్యక్షురాలు డా.సి.పద్మిని

-గర్భాశయ క్యాన్సర్ నివారణకు కృషి చేద్దాం: ఐఎంఏ ప్రధాన కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి

-వ్యాక్సిన్ ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు : స్త్రీ వైద్య నిపుణులు డా జి శ్రీలత

**జగిత్యాల జిల్లా బ్యూరో (ప్రశ్న న్యూస్)** సర్వైకల్ క్యాన్సర్ ముక్త్ భారత్ కొరకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై కృషి చెయ్యాలని ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ గూడూరి హేమంత్ తెలిపారు. స్థానిక ఐఎంఏ హాల్ లో ఐఎంఏ జగిత్యాల శాఖ, జగిత్యాల గైనకాలజికల్ సొసైటీ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ప్రారంభించారు.జగిత్యాల ఐఎంఏ హాల్ లో ప్రతినెల రెండవ శనివారం రోజున సర్వైకల్ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ ను అందించే విధంగా చర్యలు చేపట్టామని, జగిత్యాల ప్రజలు దాన్ని వినియోగించుకోవాలని ఐఎంఏ అధ్యక్షులు డా.గూడూరి హేమంత్ తెలిపారు. దేశంలో క్యాన్సర్ మరణాలు రోజురోజుకు పెరుగుతున్న సందర్భంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్క మహిళ వ్యాక్సిన్ తీసుకోవాలని, దాని ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యపడుతుందని గైనకాలజికల్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ సి.పద్మిని కుమార్ తెలిపారు. 9 సంవత్సరాలు నిండినప్పటి నుండి 45 సంవత్సరాలు వచ్చేవరకు ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవచ్చునని తెలిపారు.

### గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సినేషన్

ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని ప్రతి మహిళ ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా క్యాన్సర్ నివారణకు తోడ్పడుతుందని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డా. జి శ్రీలత తెలిపారు.ఈ శిబిరంలో 20 మంది బాలికలు, మహిళలు వ్యాక్సినేషన్ పొందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డా జి హేమంత్, ప్రధాన కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, గైనకాలజికల్ సొసైటీ అధ్యక్షురాలు డా.సి.పద్మిని,ఐఎంఏ కోశాధికారి డా.కోటగిరి సుధీర్ కుమార్, స్త్రీ వైద్య నిపుణులు డా జి శ్రీలత, వైద్య నిపుణురాలు డా. వినీల, డా. నాగరత్న , డా. సాయి సుధ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన

# మహనీయుడు స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు

**- ప్రజాభిమానాన్ని చూరగొన్న మహానేత**

**- నేడు ఆయన వర్ధంతి**

ప్రజాభిమానాన్ని చూరగొన్న మహానేత,ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు. ఈయన మార్చి 2, 1935న అప్పటి కరీంనగర్ జిల్లా మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం ధన్వాడ గ్రామంలో (ప్రస్తుతం భూపాలపల్లి జిల్లా) జన్మించారు. న్యాయవిద్య అభ్యసించిన శ్రీపాదరావు ప్రారంభంలో పంచాయతి కార్యాలయంలో క్రిందిస్థాయి ఉద్యోగిగా జీవనం ఆరంభించి, రాజకీయాలలో ప్రవేశించి సర్పంచిగా, సమితి అధ్యక్షుడిగా, భూ తనఖా బ్యాంకు చైర్మెన్‌గా, మూడుసార్లు మంథని శాసనసభ్యుడిగా, శాసనసభ స్పీకరుగా అంచెలంచెలుగా ఎదిగారు.1935 సంవత్సరమలో మార్చి 2 న కాటారం మండల ధన్వాడ గ్రామానికి చెందినా మౌళి పటేల్ రాధాకిష్టయ్య, కమలా బాయి దంపతులకు జన్మించాడు. అమ్మమ్మ వారు నివాసముండే నాగపూర్ లో పుట్టిన అయన ప్రాథమికవిద్య ధన్వాడ గ్రామంలో చేసి, ఎస్ ఎస్ సి వరకు మంథనిలోని బావ సువర్ణ చంటయ్య ఇంట్లో ఉండి పూర్తిచేశాడు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్ లో చేసిన తరువాత ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతి ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం కొన్ని రోజులు చేశారు. ఆ తరువాత నాగపూర్ లో న్యాయవాదిగా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఎల్. ఎల్. బి. పూర్తి చేసి ప్రాక్టీసు పెట్టారు. తండ్రి మరణాంతరం స్వంత ఊరికి వచ్చిన శ్రీపాద వ్యవసాయమే వృత్తిగా చేసుకొని, గ్రామంలోనే ఉన్నాడు. కొన్ని రోజుల తరువాత స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామం నుండి సర్పంచ్ గా పోటీ చేయాలని ప్రజలు ఒత్తిడిచేశారు. నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద రాజకీయాల్లోకి అడుగిడాలని స్నేహితులు, హితులు ప్రోత్సాహించారు. ఆ దిశగా అడుగులు వేస్తూ పోటి చేసి మొదటిసారి సర్పంచ్ గా ఎన్నుకోబడ్డారు. వరుసగా మరో మారు ఆయనకే ప్రజలు మద్దతు పలకడంతో రెండవ సారి ఎన్నికయ్యారు. మహాదేవపూర్ సమితి అధ్యక్షునిగా ఎన్నికైన తరువాత ఎల్ ఎం బి ఛైర్మన్ పదవికి మంథని నుండి గెలిచాడు. ఆయన రాజకీయ ఎదుగుదలకు ఎల్ ఎం బి బ్యాంకు ఛైర్మన్ ఎన్నిక ఎంతో సహకరించింది. దీంతో పూర్తిగా నియోజకవర్గానికే ఆయన సుపరిచితమైనాడు. పదవివస్తే ముఖంచాటు చేసుకునే నాయకులకు భిన్నంగా అయన ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్ట, నష్టాలలో పాలు పంచుకొని ప్రజానాయకునిగా ఎదిగాడు.1984 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఏమ్మెల్లెగా పోటి చేసే అవకాశం లభించింది. అప్పుడే పురుడు పోసుకున్న తెలుగు దేశం పార్టీ ప్రభావం, ఎన్టిఆర్ ప్రభంజనం ముందు శ్రీపాదరావు విజయం సాదించగలుగుతాడా అనే అంశం పై స్వపార్టీ, విపక్షాలలో చర్చ జరిగింది. తెలుగుదేశం, సంజయ్ విచార మంచ్ మధ్య ఎన్నికల ఒప్పందం కారణంగా మంథని శాసనసభ నియోజకవర్గం నుండి పోటిగా విచార మంచ్ నుండి చంద్రుపట్ల రాజి రెడ్డి దిగారు. వీరిద్దరి మధ్య గట్టి పోటి నెలకొనగా చివరకు శ్రీపాదరావు విజయం సాధించారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసన సభ్యులుగాఎన్నికైన ఆయనకు శాసనసభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్దతుతో పదవి నదిష్టించారు. ఆ పదవికి వన్నె తెచ్చారని ఎంతోమంది ప్రముఖులు, రాజకీయా విశ్లేసకులతో ప్రశంశలు పొందారు. ఒకవైపు స్పీకర్ పదవి బాధ్యతతో నిర్వహిస్తునే మరోవైపు తన స్వంత నియోజకవర్గ ప్రజలను మాత్రం మరిచిపోకుండా, మరింత దగ్గరయ్యారు. విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, అభివృదిపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారు. 1994 ఎన్నికల ముందు నక్సల్స్, పోలీసుల మధ్య జరిగిన ప్రత్యేక్ష పోరు తీవ్రంగా ప్రభావం చూపింది. తీవ్రఉద్రిక్త పరిస్థితుల్లో ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో శ్రీపాదరావు పరాజయం పాలయ్యాడు. అయిన ఓటమి పాలయిన ప్రజలకు మాత్రం దూరం కాలేదు. వారి మధ్య లోనే ఉంటూ వారికి తన శక్తి మేరకు సేవ చేస్తూనే ఉంటూ వచ్చాడు. పాలకపక్షం, ప్రాతినిధ్యం వహిస్తున్న అప్పటి శాసన సభ్యులు రామ్ రెడ్డి పై కనీసం పల్లెత్తు మాట, విమర్శ కూడా చేయకుండా హుందాగా వ్యవహరించి, తన ప్రజాభిమాన్ని మరింత చూరగొన్నారు.ప్రజల మధ్య ఉంటూ వారి బాగోగులను పట్టించుకునే పరిస్థితుల్లోనే ఆయనను మృత్యువు నక్సల్స్ రూపంలో కబళించింది. 1999 ఏప్రిల్ 13 న మహాదేవపూర్ మండలం అన్నారంకు తన అనుచర వర్గంతో వెళ్లివస్తున్న క్రమంలో మార్గ మధ్యంలోని అడవుల్లో ఆయన వాహనాన్ని నక్సల్స్ ఆపివేసి, ఆయనతో మాట్లాడాలని చెప్పి లోపలి తీసుకెళ్ళి కరుకు తుపాకి తూటాలతో విగత జీవున్ని చేశారు. ఈ సంఘటన రాష్ట్రాన్ని కుదిపివేసింది.



# బిజెపి రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహణ కార్యశాల

**విజయవాడ** బిజెపి రాష్ట్ర కార్యాలయం లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహణ కార్యశాల జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, లోక్ సభ ఎంపీ డికె. అరుణ పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎం పి దగ్గుబాటి పురంధేశ్వరి సభకు అధ్యక్షత వహించారు. , బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమ,ఆర్ డివిల్సన్ , నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ ఈనెల 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళి అర్పించాం. ఆయన స్ఫూర్తి తో బూత్ లెవల్ లో కార్యక్రమాలు చేపట్టాం. సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ కృషి చేశారు. అన్ని వర్గాల వారికి సమాన న్యాయం అందించడం ఆయన లక్ష్యం. అదే ఆదర్శంగా బిజెపి పార్టీ ప్రజల కోసం పని చేస్తుంది. 2014 లో బిజెపి పై విష ప్రచారం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగం మారుస్తారని దుష్ప్రచారం చేశారు. నిజానికి అంబేద్కర్ కు గౌరవించి సమున్నత స్థానం కల్పించింది బిజెపి నేఆయన్ను గతంలో అవమానించి, రాజీనామా చేసేలా చేసిన చరిత్ర ఎవరిదో అందరికీ తెలుసు. భారతరత్న ఇచ్చినా, పార్లమెంటు లోచిత్ర పటం పెట్టినా, ఐదు ప్రాంతాలను పంచ్ తీర్థ్ గా , ఆయన నివాసాన్ని బిజెపి అభివృద్ధి చేసింది. కాంగ్రెస్ హయాంలోనే ఎక్కువసార్లు సవరణలు జరిగాయి. వారి ఓటు బ్యాంకు దృష్టి లో ఉంచుకుని స్వార్థం తో చేశారు. బిజెపి 22 సవరణలు చేసినా అది వివిధ వర్గాల అభ్యున్నతికి చేసినవేనని అన్నారు.సామాజిక న్యాయం కోసం ఈ నిర్ణయాలను మోడీ తీసుకున్నారు. ముస్లిం లకు నాలుగు శాతం రిజర్వేషన్ కోసం రాజ్యాంగం మారుస్తామని డికె శివకుమార్ చెప్పడం సరికాదు. భారత రాజ్యాంగం వల్లే బీసీగా ఉన్న నేను ప్రధాని గా అయ్యానని మోడీ చెప్పారు. ఈ అంశాల ను ప్రజలకు వివరించేందుకు మా సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు.ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి వేడుకలు 13 వ తేదీ నుంచి 25 వ తేదీ వరకు నిర్వహించాలని బీజేపీ పార్టీ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీజేపీ పై అనేక ఆరోపణలు చేసింది. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని అబద్ధపు ప్రచారాలు చేసిన వాటిని ప్రజలు తిప్పి కొట్టారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని ఎన్నో సార్లు అవమానపరిచారు. అంబేద్కర్ ఆశయాలకి తూట్లు పొడిచిన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ అని ప్రజలందరు గమనించారని అన్నారు.ప్రజా హితం, దేశ హితం కోసం బీజేపీ రాజ్యాంగ సవరణలు జరిగాయి.

కాంగ్రెస్ మాత్రం ప్రజల్లోకి అబద్ధపు ప్రచారాన్ని చేస్తున్న వాటిని ప్రజలు తిప్పికొడుతున్నారు. లోకసభ ఎన్నికల్లో అంబేద్కర్ పోటీ చేస్తే కాంగ్రెస్ పార్టీ ఓడించారు. అలాగే నెహ్రు సైతం అంబేద్కర్ ని ఓడించాలని పిలుపు నిచ్చారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో దేశ అభివృద్ధి ధ్యేయంగా అంబేద్కర్ స్ఫూర్తి లక్ష్యంతో బీజేపీ పని చేస్తుంది. అంబేద్కర్ ఆశయాలని, స్ఫూర్తి ని ప్రతి గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు.

# వన్యజీవి రామయ్య మృతి

ఖమ్మం : పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల సంతాపం తెలిపారు. రామయ్య మరణం సమాజానికి తీరని లోటని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రాగాడ సానుభూతి తెలియజేశారు. ప్రకృతి, పర్యావరణం లేనిదే మానవ మనుగడ లేదనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన వ్యక్తి వనజీవి రామయ్య అని సీఎం రేవంత్ అన్నారు. ఆయన సూచించిన మార్గాలు నేటి యువతకు మార్గదర్శకం అని సీఎం రేవంత్ అన్నారు. పర్యావరణ రక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వనజీవి రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రాస్థిస్తున్నట్టు సీఎం రేవంత్ తెలిపారు.ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, వనజీవి రామయ్య మృతి సమాజానికి తీరని లోటుని మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వృక్షో రక్షతి రక్షితః అన్న సిద్ధాంతాన్ని త్రికరణశుద్ధిగా ఆచరించి, మొక్కలను బిడ్డలవలే పెంచిన వ్యక్తి రామయ్య అని హరీష్ రావు అన్నారు.రామయ్య మృతిపై అటు ఏపీ మంత్రి నారా లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వనజీవి రామయ్య మరణం బాధాకరం అన్నారు. "వృక్షో రక్షతి రక్షితః" అన్న ఆయన జీవన సందేశమే ఆయన జీవిత సారాంశమని తెలిపారు. చెట్లను మన వంశపారంపర్యంగా భావించి, వాటిని సంరక్షించడం ద్వారా మన భవిష్యత్తును కాపాడతామని చెప్పిన ఆయన, అసలైన పర్యావరణ యోధుడని లోకేష్ తెలిపారు. ఆయన చూపిన మార్గాన్ని మనందరం అనుసరిస్తేనే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని లోకేష్ అన్నారు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి.వృక్షో రక్షతి రక్షితః అన్న సిద్ధాంతాన్ని త్రికరణశుద్ధిగా ఆచరించిన వ్యక్తి పద్మశ్రీ వనజీవి రామయ్య. ఈయన శనివారం(ఏప్రిల్ 12) తెల్లవారుజామున గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు.

# హనుమాన్ శోభయాత్ర ఏర్పాట్లు పరిశీలించిన ఇంచార్జ్ : ఎస్పీ దామోదర్




నెల్లూరు( ప్రశ్న న్యూస్ ) నెల్లూరు పట్టణంలోహనుమ భక్త శోభయత్ర బందోబస్తు నిర్వహించే సమయంలో విధులు పట్ల పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ శోభయాత్రకు పటిష్టమైన పోలీస్ భద్రత ఏర్పాట్లు చేసామని వెల్లడి. హనుమాన్ శోభయాత్ర బైక్ ర్యాలీ సందర్భంగా, శోభయాత్ర జరగనున్న విధానం, వెళ్ళే మార్గం, చుట్టుపక్కల పరిస్థితులను నెల్లూరు జిల్లా ఇంచార్జ్ యస్.పి. దామోదర్, అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి, జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు తెలియచేసారు. శోభాయాత్రకు పెద్ద ఎత్తున భక్తులు రానున్న సందర్భంగా ట్రాఫిక్, పార్కింగ్ నియంత్రణ, భక్తులకు, సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. రూట్ రూఫ్ %-% టాప్ ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, సీసీ కెమెరాలు, డ్రోన్ లను ఉపయోగించి కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ ఎస్పీ మాట్లాడుతూ శోభాయాత్ర ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం నుంచి కె.వి. ఆర్ బంక్, ఆర్టీసీ బస్టాండ్, గాంధీబొమ్మ, ఆత్మకూరు బస్టాండ్ మీదగా స్టోన్ హౌస్‌పేటలోని ఆర్ఎస్ఆర్ ఎం పాఠశాల వరకు జరుగుతుందని, ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని, పూర్తి స్థాయి బందోబస్తుతో అప్రమత్తంగా ఉంటూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భనలో అడిషనల్ యస్.పి. సౌజన్య , యస్.బి. డి.ఎస్.పి శ్రీనివాసరావు , టౌన్ డి.ఎస్.పి సింధు ప్రియ , టౌన్, ట్రాఫిక్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## “వనజీవి” రామయ్య మృతి సమాజానికి తీరని లోటు

**- 21 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి : కోయల్కార్ మస్తాన్**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) “వనజీవి”గా ప్రసిద్ధి చెందిన సామాజికవేత్త,పద్మశ్రీ అవార్డు గ్రహీత దరిపల్లి రామయ్య మృతి పట్ల వేములవాడ మున్సిపల్ పరిధిలోని 21 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కోయల్కార్ మస్తాన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రకృతి, పర్యావరణం లేనిదే మానవ మనుగడ అసాధ్యమని విశ్వసించి,ఈ సిద్ధాంతానికి తమ జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు రామయ్య అని కోయల్కార్ మస్తాన్ కొనియాడారు. సామాన్య వ్యక్తిగా మొక్కలు నాటడం ద్వారా సమాజాన్ని స్ఫూర్తివంతం చేసిన రామయ్య మరణం సమాజానికి తీరని లోటని, వారు చూపిన మార్గం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన వనజీవి రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, మొక్కలు నాటే ఉద్యమంలో రామయ్య వెన్నంటి నడిచిన వారి సతీమణి జానమ్మకు, కుటుంబ సభ్యులకు కోయల్కార్ మస్తాన్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కి పుట్టినరోజు శుభాకాంక్షలు



నందిగామ( ప్రశ్న న్యూస్ )మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు తంగిరాల ప్రభాకర రావు ఘాట్ వద్దకు కుటుంబ సభ్యులతో కలసి చేరుకొని తంగిరాల ప్రభాకర రావు కి నివాళులర్పించిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . నందిగామ పట్టణం కాకాని నగర్ కార్యాలయం నందు భారీగా తరలివచ్చి కూటమి నేతలు,కార్యకర్తలు తంగిరాల సౌమ్య కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ శాఖల అధికారులు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవంలో - ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు(ప్రశ్న న్యూస్) ఆర్ అగ్రహారం లోని రాజ్య లక్ష్మీ సమేత లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్వయంగా రథం లాగి రథోత్సవాన్ని ప్రారంభించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ అతి పురాతన చరిత్ర గల లక్ష్మీ నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నాను. ఆ స్వామి వారి దయతో కూటమి ప్రభుత్వం జనరంజక పాలన సాగిస్తునందన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ స్వామివారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.గుంటూరు 28వ డివిజన్ ఎన్జీవో కాలనీలో శ్రీ గంగా పార్వతి సమేత ఉమా మహేశ్వరి దేవస్థాన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెల్లగొర్ల అప్పారావు, నల్లూరి శ్రీను, మామిడి రామారావు, చిరంజీవి, శివాజి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాపెల్లి శ్రీధర్-లావణ్య దంపతుల పెళ్లిరోజు వేడుకలు








వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డాక్టర్ రాపెల్లి శ్రీదర్-లావణ్య దంపతుల పెళ్లిరోజు వేడుకలను పురస్కరించుకొని శనివారం వారి కుటుంబ సభ్యుల,బంధు,మిత్రుల, శ్రేయోభిలాషుల సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి, ఘనంగా పెళ్లిరోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేడుకలకు విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ రాపెల్లి శ్రీధర్-లావణ్య దంపతులు నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ, వేములవాడ పట్టణాభివృద్ధి కి పాటుపడేందుకు భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ ఆదర్శ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు ఉదయమే వారి కుటుంబ సమేతంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి అత్యంత ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేశారు.

## కేసుల్లో నిందితులకు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలి

**ఎస్పీ మహేశ్వర రెడ్డి**




శ్రీకాకుళం (ప్రశ్న న్యూస్ )కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా కోర్టు విధుల్లో కోర్టు ఏఎస్ఐలు,హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్ళు ప్రతిభ కనబర్చాలని ఎస్పీ మహేశ్వర రెడ్డి కోర్టు లైజినింగ్ అధికారులకు సూచించారు. పోలీస్ శాఖలో కోర్టు కానిస్టేబుళ్ల పాత్ర చాలా కీలకం అని అయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ కోర్టు రైజింగ్ అధికారులగా విధులు నిర్వహిస్తున్నా కోర్టు ఏఎస్ఐలు,హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుల్ తో జిల్లా పోలీసు కార్యాలయంలో కోర్టు కేసులు విచారణ, విధానం,వివిధ దశల్లో ఎదురవుతున్న సమస్యలు, సమన్స్,వారంట్స్ అమలు, సాక్ష్యలను కోర్టులో హాజరు పరచడం,కేసు అభియోగ పత్రాలు దాఖలు,ఇతరత్ర విధి విధనాల పై జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరాలకు పాల్పడిన నిందితులకు శిక్ష పడినప్పుడే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు.సాక్షులను సకాలంలో న్యాయ స్థానంలో హాజరు పరుస్తూ కోర్టు కానిస్టేబుళ్లు తీసుకోవాల్సిన చొరవే అతి ముఖ్యమైనదని పేర్కొన్నారు. కోర్టు వారు జారీ చేసిన వారెంట్లు, సమన్లు నేరస్తులకు సత్వరమే అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కానిస్టేబుళ్లకు సూచించారు.కోర్టు ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత ఎస్సై,సీఐ లకు తెలియజేయాలని సూచించారు. కేసుల వివరాలను కోరు క్యాలెండర్ నందు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని,కేసు ట్రయల్స్ సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సలహాలు, సూచనలు స్వీకరించాలని కోర్టు కానిస్టేబుళ్లను ఎస్పీ ఆదేశించారు.కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు,వారెంట్లు, సమన్లు, సీసీటీఎన్ఎస్ అప్లికేషన్,సీఎంఎస్ కోర్టు మానిటర్ సిస్టమ్లో డేటా ఎంటర్ చేయాలని అన్నారు. దీని ద్వారా ప్రతిరోజు కోర్టులో ప్రక్రియ ఎలా ఉంటుందనేది ఆన్లైన్లో వెంటనే అధికారులకు తెలుస్తుందని,కోర్టు కానిస్టేబుళ్ల పని సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ప్రతిరోజు కోర్టులో ట్రయల్ జరిగిన కేసులు ఎంటర్ చేసినట్లయితే వర్క్ పెండింగ్ లేకుండా ఉంటుందని పలు ముఖ్యమైన అంశాలపై జిల్లా ఎస్పీ దిశ నిర్దేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఎంఎస్ కోర్టు మానిటరింగ్ సిస్టం ఎస్సై కోటేశ్వర రావు,కోర్టు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ ఏఎస్ఐలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో జిల్లాకు ప్రథమ స్థానం అధికారులను అభినందించిన: కలెక్టర్



పార్వతీపురం (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం పట్ల కలెక్టర్ శ్యాం ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ మొదటి ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షల ఫలితాలు శనివారం విడుదలైన సంగతి విదితమే. ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలలకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో మొదటి సంవత్సరం జనరల్ ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. అన్ని మేనేజిమెంట్స్ కు సంబంధించి మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో జిల్లాకు ఆరవ స్థానం, ద్వితీయ సం.రం జనరల్ విభాగంలో జిల్లాకు ఏడవ స్థానం రావడం పట్ల ఇంటర్మీడియట్ అధికారులను కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంత మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి కలెక్టర్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో వచ్చే విద్యా సం.రంలో కూడా మంచి ప్రతిభను కనబరచి, ఉత్తమ ఫలితాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**టీకా కార్యక్రమం పరిశీలన: డాక్టర్ జగన్మోహన్**



సీతానగరం (ప్రశ్న న్యూస్) చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. బుడ్డిపేట గ్రామంలో టీకా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.టీకా అర్హుల జాబితాను పరిశీలించి షెడ్యూల్ ప్రకారం సకాలంలో టీకాలు వేయడం జరుగుతుందా అని పిల్లల వయస్సు తేదీలను గమనించారు.వివరాలు స్పష్టంగా ఉండాలన్నారు.వ్యాక్సిన్ వయల్స్, వివిఎం,ఏఇఎఫ్ఐ కిట్ ను తనిఖీ చేశారు.టీకా వేసిన వివరాలను యూవిన్,ఆర్సిహెచ్ పోర్టల్స్ లో వెంటనే నమోదు చేయాలని ఆదేశించారు.అనంతరం పిల్లల ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రతీ నెలా పిల్లల బరువు ఎత్తు నివేదికలు ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు.ఐరన్ సిరప్ ను వారానికి రెండు సార్లు ఒక ఎంఎల్ చొప్పున తప్పనిసరిగా వేయించాలన్నారు.సామ్,మామ్ పిల్లలను గుర్తిస్తే ఎన్ఆర్సి లో చేర్చేలా కార్యాచరణ చేపట్టాలన్నారు.వేసవి రీత్యా పిల్లలు డీహైడ్రేషన్ కు గురికాకుండా సిబ్బంది,తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని,ఎప్పటికపుడు నీరు త్రాగించాలని సూచించారు. ఓఆర్ఎస్ లభ్యతపై పరిశీలించారు.వైద్య,అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పిల్లల ఆరోగ్యాన్ని తరచుగా పర్యవేక్షణ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పి.సింహాచలం,ఎంఎల్.హెచ్.పి సంధ్య,అంగన్వాడీ సిబ్బంది సుజాత తదితరులు ఉన్నారు.

## వేసవి పూర్తయ్యే నాటికి అందుబాటులోకి పంట కాలువలు

- ఇసుక దోపిడీ కోసమే గుండ్లకమ్మ గేట్లు విరగొట్టారు
- కూటమి అధికారంలోకి వచ్చాక గుండ్లకమ్మలో 3 టీఎంసీల నీటి నిలువ
- గుండ్లకమ్మలో 20 లక్షల చేప పిల్లలతో ఎందరికో జీవనాధారం
- వ్యవసాయ సీజన్ వరకు సాగునీటి సంఘాలు అప్రమత్తంగా ఉండాలి



**- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

అద్దంకి (ప్రశ్న న్యూస్) వేసవి కాలం పూర్తయి, వ్యవసాయ సీజన్ వచ్చే నాటికి పంట కాలువలకు పూడికతీతలు, మరమత్తుల పనులు పూర్తి అయ్యేలా చూసి రైతులకు అందుబాటులోకి తేవాలని సాగునీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దిశా నిర్దేశం చేశారు. అద్దంకి నియోజకవర్గం, బల్లికురవ మండలం., నక్కబొక్కలపాడు గ్రామంలో జరిగిన శ్రీ ఈర్ల గంగమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాగునీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులతో మంత్రి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేద్యం ప్రారంభించే సమయానికి అన్నదాతకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా పంట కాలువలను అందుబాటులోకి తీసుకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని సాగునీటి సంఘాల సభ్యులకు స్పష్టం చేశారు. గుండ్లకమ్మ చుట్టు పక్కల గ్రామాల ప్రజలతో పాటు రైతాంగాన్నీ కాపాడుకుంటామని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక దోపిడీ కోసమే గుండ్లకమ్మ గేట్లను విరగొట్టారని విమర్శించారు. ప్రజలు, రైతుల బాధలు పట్టించుకోని వైసీపీ నేతలు గుండ్లకమ్మలో నీరు లేకుండా చేసి కోట్లాది రూపాయిల విలువైన ఇసుకను దోపిడీ చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత గుండ్లకమ్మ మరమత్తుల కోసం నిధులు కేటాయించిందని పేర్కొన్నారు.

## ఇచ్చిన హామీలను విడతల వారిగా అమలు చేస్తున్నాం

**పేదల అభిప్రాయం మేరకే పలు పథకాల అమలు**

**33 కోట్ల రూపాయలతో చేపట్టిన రోడ్ల పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు**



**పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**

ములుగు (ప్రశ్న న్యూస్) ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తాను ములుగు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను విడతల వారీగా అమలు చేస్తున్నామని, రాష్ట్రంలోని పేద ప్రజల అభిప్రాయం మేరకే ప్రజా ప్రభుత్వం పలు పథకాలనుప్రవేశపెడుతున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ- శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క అన్నారు.

కలెక్టర్ దివాకర్ , జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలిసి మండలంలోని జంగాలపల్లి గ్రామం నుండి జగ్గన్న గూడెం గ్రామం వరకు 33 కోట్ల రూపాయలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా రాయిని గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అనేక సంవత్సరాలుగా లోతట్టు ఏజెన్సీ గ్రామాల ప్రజలు రోడ్డు సౌకర్యం కల్పించాలని పాలకులకు మొరపెట్టుకున్నప్పటికీ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, గ్రామాలలో రోడ్లు పనులే కాకుండా జంగాలపల్లి గ్రామం నుండి జగ్గనగూడెం గ్రామం వరకు చేపట్టిన ప్రధాన రోడ్డు పనులు చివరి దశలో ఉన్నాయని అన్నారు. జగ్గన్నగూడెం గ్రామం వద్ద గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో లోవల్ బ్రిడ్జి నిర్మించింది అని అయినప్పటికీ ఏజెన్సీ గ్రామాల ప్రజల ఇబ్బందులను గుర్తించి ఐదు కోట్ల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఏజెన్సీ గ్రామాల ప్రజలు రెండు పంటలు పండించుకోవడానికి కాల్వల ద్వారా గోదావరి జలాలను తరలించడం జరుగుతుందని, లక్నవరం సరస్సులో నిత్యం నీరు నిల్వ ఉండే విధంగా స్టోరీ చేయడం జరుగుతుందని వివరించారు. ఏజెన్సీ గ్రామాలలోని ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వారం లోగా చేపట్టడం జరుగుతుందని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని

# 'ఇడియట్' పాటను రీమిక్స్ చేస్తున్న రవితేజ

## – 'మాస్ జాతర' ఫస్ట్ సింగిల్ ప్రోమో రిలీజ్

మాస్ మహరాజా రవితేజ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' ట్యాగ్‌లైన్. ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం మే 9న థియేటర్‌లలో సందడి చేయనుంది. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ ప్రోమోను విడుదల చేశారు మేకర్స్.'తు మేరా లవర్' అంటూ సాగే ఈ ప్రోమోలో రవితేజ నటించిన ఐకానిక్ మూవీ ఇడియట్ లోని 'చూపుల్తో గుచ్చి గుచ్చి పాటను రీక్రియేట్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీని పూర్తి పాట ఈ నెల 14న విడుదల కానుంది. టైటిల్‌కు తగినట్లుగానే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉండబోతుందని చిత్రబృందం వెల్లడించింది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో




# మిమ్మల్ని చూస్తే భయమేస్తుంది!

సోషల్‌మీడియా ట్రోలర్స్‌పై అగ్ర కథానాయిక త్రిష ఆగ్రహం వ్యక్తం చేసింది. వారిది విషపూరిత మనస్తత్వమని, అలాంటి వారు రాత్రిళ్లు ప్రశాంతంగా ఎలా నిద్రపోగలుగుతారని ప్రశ్నించింది. 'పనీపాట లేకుండా ఖాళీగా ఉంటూ పిచ్చి పోస్ట్‌లతో కాలక్షేపం చేయడమేనా మీ పని? నిజంగా మిమ్మల్ని చూస్తే భయమేస్తుంది. అలాగే మీతో పాటు ఉండే సన్నిహితులు, స్నేహితుల విషయంలో బాధగా అనిపిస్తున్నది. పిరికివారు, మానసిక స్థితి సరిగ్గా లేని వారు మాత్రమే అకారణంగా విద్వేషాన్ని ప్రదర్శిస్తారు. మీ అందరికి మంచి బుద్ధిని ప్రసాదించాలని ఆ దేవున్ని కోరుకుంటున్నా' అని త్రిష ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. గతంలో కూడా సోషల్‌మీడియా తప్పుడు వార్తలపై త్రిష అసహనం వ్యక్తం చేసింది. అజిత్‌తో కలిసి త్రిష నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమాలో త్రిష పర్‌ఫార్మెన్స్‌పై కొందరు ట్రోల్స్ చేశారు. తమిళ అమ్మాయి అయివుండి వేరే వాళ్లతో డబ్బింగ్ చెప్పించడం ఏమాత్రం బాగోలేదని విమర్శలొచ్చాయి. ఈ



# హార్ట్ బ్రేకింగ్ పోస్ట్ పెట్టిన సదా.. ఓదారుస్తున్న నెటిజన్స్

తెలుగు ప్రేక్షకులకి సదా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 'జయం' సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చిన హీరోయిన్ సదా.. వెళ్లవయ్యా వెళ్లు వెళు .. అంటూ అప్పట్లో కుర్రకారు మనసులు దోచుకుంది. ఈ చిత్రంలో సదా నటనకి మంచి మార్కులు పడ్డాయి. ఆ తర్వాత సదాకి అవకాశాల మీద అవకాశాలు రావడం అవన్నీ హిట్స్ కావడం జరిగింది. చాలా కాలం పాటు సదా స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. డ్యాన్స్ షో కి జడ్జ్ గా వ్యవహరిస్తూ అందరినీ ఎంటర్ టైన్ చేసింది. ఇప్పటికీ సదా సింగిల్‌గానే ఉంటుంది. అయితే ఈ అమ్మడు ఓ పెట్‌ని తన సొంత ప్రాణంగా చూసుకుంటుంది. ఇప్పుడు ఆ పెట్ డాగ్ లైలా మరణించడంతో చాలా ఎమోషనల్‌గా తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టింది. తన పెట్‌పై పూలు ఉంచి ఆర్ఐపీ లైలా అంటూ పోస్ట్ పెట్టింది. ఈ పోస్ట్‌ని బట్టి చూస్తుంటే సదా ఎంత బాధపడుతుందో అర్థమవుతుంది. నెటిజన్స్ సదాకి ధైర్యం చెబుతున్నారు. కొద్ది రోజుల క్రితం రష్మీ పెట్ డాగ్ కూడా ఇలానే చనిపోతే ఆమె కూడా చాలా ఎమోషనల్‌గా సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది. ఇక సదా విషయానికి వస్తే.. స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన సదా ఎందుకో ఇంకా పెళ్లి చేసుకోవడం లేదు. పెళ్లి గురించి ఓ సందర్భంలో ఒక స్టేట్‌మెంట్ ఇచ్చింది. నేను పెళ్లికి వ్యతిరేకం కాదు. ఒక ఏజ్ వచ్చింది కాబట్టి పెళ్లి చేసుకోవడం కాదు. సొసైటీ మనమీద ప్రెజర్ పెడుతుందని చేసుకోవద్దు. మీకు అనిపిస్తే, మీకు కరెక్ట్ పర్సన్ దొరికాడు అనుకుంటే పెళ్లి చేసుకోండి. లైఫ్ ఒకసారి స్టార్ట్ అయ్యాక ఒకవేళ కంటిన్యూ అంటుంటే, కష్టాలు వస్తే, బతకలేం అనుకుంటే విడిపోవడంలో తప్పులేదు అని కూడా అనిపిస్తుంది. నేనేమి పెళ్లికి వ్యతిరేకం కాదు. ఎవరికి ఎలా సూట్ అవుతుందో అది చేయొచ్చు అంటున్నాను అంతే. తెలియని వ్యక్తితో రూఫ్ షేర్ చేసుకోవడం అనేది నాకు భయం. కొంతమందికి అది ఒకే కాని, నా విషయంలో మాత్రం అది కాస్త కష్టం అని సదా పేర్కొంది.

## కేన్స్ చిత్రోత్సవంలో 'హెూమ్ బౌండ్'

ఇషాన్ ఖట్టర్, జాన్వీకపూర్ కీలక పాత్రల్లో నటించిన 'హెూమ్ బౌండ్' చిత్రం ప్రతిష్టాత్మక కేన్స్ అంతర్జాతీయ చిత్రోత్సవంలో ప్రదర్శితం కానుంది. 'అన్ సర్టెన్ రిగార్డ్' కేటగిరిలో ఈ సినిమాను స్క్రీనింగ్ చేయబోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా కళాత్మక విలువలతో రూపొందించిన చిత్రాలను ఈ విభాగంలో ప్రదర్శిస్తారు. హైదరాబాద్‌కు చెందిన నీరజ్ ఘైవాన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఆయన తొలిచిత్రం 'మసాన్' (2015) సైతం కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ప్రదర్శనకు ఎంపిక కావడం విశేషం. మే 13 నుంచి 24 వరకు ఫ్రాన్స్ వేదికగా జరగనున్న 78వ కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో 'హెూమ్ బౌండ్' చిత్రాన్ని ప్రదర్శించనున్నారు. తన సినిమా కేన్స్‌కు ఎంపిక కావడం పట్ల జాన్వీకపూర్ ఇన్‌స్టా వేదికగా ఆనందం వ్యక్తం చేసింది. భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచానికి తెలియజెప్పిన క్షణాలివని, ఇది తన బృందం మొత్తానికి దక్కిన గౌరవమని వ్యాఖ్యానించింది.

భారతీయ కథల గొప్పదనాన్ని ప్రపంచం గుర్తిస్తున్నదని చిత్ర నిర్మాతల్లో ఒకరైన కరణ్‌జోహార్ అన్నారు.



# అన్నాదమ్ముల అనుబంధం




'అప్‌డేట్ అయిన తమ్ముడు, అమాయకుడైన అన్న మధ్య జరిగే స్వచ్ఛమైన కథ ఇది. నా రియల్‌లైఫ్ క్యారెక్టర్ ఈ సినిమాలో కనిపిస్తుంది' అన్నారు సంపూర్ణేష్ బాబు. ఆయన హీరోగా నటిస్తున్న చిత్రం 'సోదరా'. మోహన్ మేనంపల్లి దర్శకుడు. సంజోష్, ప్రాచీబంసాల్, ఆరతి గుప్తా ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ నెల 25న విడుదలకానుంది. గురువారం ట్రైలర్‌ను దర్శకుడు సాయిరాజేష్, నిర్మాత ఎస్‌కేఎన్ ఆవిష్కరించారు. సంపూర్ణేష్‌బాబుతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని, సంపాదించిన డబ్బుతో అందరికి సహాయం చేస్తుంటాడని, ఆయన నిజమైన స్టార్ అని సాయిరాజేష్ అన్నారు. ఒక షో బుక్ చేసి మిత్రులందరికి ఈ సినిమా చూపిస్తానని ఎస్‌కేఎన్ తెలిపారు. అన్నదమ్ముల అనుబంధం విలువ చెప్పే

# మూవీ రివ్యూ.. 'కౌసల్య తనయ రాఘవ'.. ఎలా ఉందంటే.!



టాలీవుడ్ యువ నటులు రాజేష్ కొంచాడా, శ్రావణి శెట్టి జంటగా నటించిన చిత్రం 'కౌసల్య తనయ రాఘవ'. స్వామి పట్నాయక్ దర్శకత్వం వహించగా అడపా రత్నాకర్ నిర్మించాడు. 1980 సంవత్సరం గ్రామీణ నేపథ్యంలో జరిగే అందమైన ప్రేమకథగా వచ్చిన ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో నడుస్తుంది. అయితే ఈ సినిమా రివ్యూ ఒకసారి చూసుకుంటే.. కథ: ఈ చిత్రం ఫ్లాష్‌బ్యాక్‌లో ఒక వ్యక్తి తన భార్యకు తన తాత గురించిన కథ చెప్పడంతో మొదలవుతుంది. 80ల నాటి ఒక గ్రామంలో తక్కువ కులానికి చెందిన కౌసల్య (సునీతా మనోహర్) కుమారుడు రాఘవ (రాజేష్ కొంచాడా) కాలేజీలో చదువుతుంటాడు. అదే గ్రామానికి చెందిన ధనిక కుటుంబానికి చెందిన కావ్య (శ్రావణి శెట్టి) కూడా అదే కాలేజీలో చదువుతూ రాఘవతో ప్రేమలో పడుతుంది. కానీ, కుల భేదాల కారణంగా కావ్య తల్లిదండ్రులు వీరి ప్రేమకు అడ్డుపడతారు. అదే కాలేజీలో రాఘవకు వ్యతిరేకంగా ఉన్న ఒక గ్యాంగ్, వీరి ప్రేమ విషయాన్ని ఊరి పెద్దలకు తెలియజేసి, పంచాయతీ ద్వారా వీరిని విడదీస్తారు. ఈ క్రమంలో కావ్యకు మరో సంబంధం చూస్తారు. కుల భేదాలతో విడిపోయిన ఈ జంట మళ్లీ కలిసారా, లేదా? అనేదే సినిమా కథ. దర్శకుడు స్వామి పట్నాయక్ 80ల నేపథ్యంతో ఈ కథను రూపొందించారు. పేద అబ్బాయి, ధనిక అమ్మాయి ప్రేమ కథ అనేది చాలా సినిమాల్లో చూసిన రొటీన్ కథే అయినప్పటికీ, దర్శకుడు హీరో తల్లి కౌసల్య పాత్ర చుట్టూ కథను నడిపించడం ఆకట్టుకుంటుంది. తండ్రి చిన్నప్పుడే చనిపోవడంతో, కౌసల్య ఒంటరిగా రాఘవను పెంచి పెద్ద చేస్తుంది. రాఘవ తల్లి ఆశయం కోసం చదువుకుంటాడు. చదువు ద్వారానే పేదరికం నుంచి బయటపడవచ్చనే సందేశాన్ని దర్శకుడు సమర్థవంతంగా చెప్పారు. హీరో, హీరోయిన్ మధ్య ప్రేమ సన్నివేశాలు చక్కగా ఉన్నాయి. కుల భేదాలతో విడిపోయిన ప్రేమికులు చివరకు ఎలా కలిసారు, హీరో తల్లి ఆశయమైన చదువును పూర్తి చేయడం ద్వారా మంచి భవిష్యత్తు సాధ్యమనే విషయాన్ని దర్శకుడు బాగా ఆవిష్కరించారు. చివర్లో కుల, మత భేదాలకు అతీతంగా మానవత్వం ముఖ్యమనే సందేశం ఒక పాత్ర ద్వారా చెప్పించడం ప్రభావవంతంగా ఉంది. హీరో విలన్ తండ్రిని కాపాడి, అతనిలో మార్పు తీసుకొచ్చే సన్నివేశం కూడా బాగుంది. కొత్త నటీనటులతో మంచి నటన రాబట్టిన దర్శకుడు ఈ విషయంలో ప్రశంసలు అందుకోవచ్చు. అయితే, కథనం కొన్ని చోట్ల నీరసంగా సాగినట్లు అనిపిస్తుంది. సినిమాను మరో అరగంట తగ్గించి ఉంటే ఇంకా బాగుండేది. మధ్యలో ట్రైలర్ పాత్రలో రంగస్థలం మహేష్ చేసిన బూతు కామెడీ, పారిజాతం అనే పాత్ర సన్నివేశాలు సినిమాకు అనవసరంగా అనిపిస్తాయి. ఇవి మాస్ ఆడియన్స్ కోసం బలవంతంగా చేర్చినట్లు కనిపిస్తాయి. నిర్మాణ విలువలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ బాగున్నాయి. అయితే, ఎడిటింగ్‌లో మరింత శ్రద్ధ తీసుకుంటే బాగుండేది. కుల భేదాల కంటే మానవత్వమే ముఖ్యమనే సందేశం సినిమాకు బలమైన అంశం. రాజేష్ కొంచాడా రాఘవ పాత్రలో ఒదిగిపోయాడు. అతని సహజ నటన, ఎక్స్‌ప్రెషన్స్ ఆకట్టుకుంటాయి. హీరోయిన్ శ్రావణి శెట్టి చక్కటి నటనతో మెప్పిస్తుంది. కౌసల్య పాత్రలో సునీతా మనోహర్ అద్భుతంగా నటించింది. బోస్ తాత, కాలేజీ విలన్ గ్యాంగ్ వంటి ఇతర పాత్రల్లో నటించిన వారు కూడా తమ పాత్రలకు న్యాయం చేశారు.

# రైతులు బ్రోకర్లను నమ్మి మోసపోవద్దు

- ప్యాడీ పర్చేస్ సెంటర్లోనే వడ్లను అమ్మాలన్న ఆర్మూర్ చిన్న బాలరాజు



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ దమ్మన్నపేట గ్రామంలోసొసైటీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు ఈ సెంటర్ ఐకెపి వారికి కేటాయించడం జరిగింది. కానీ ఇంతవరకు వారు పనిచేయలేకపోయారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా కలెక్టర్ అనుమతితో సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి ఆధ్వర్యంలో ప్యాడి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఐకెపి సెంటర్ కు మంజూరైన ఈ దమనపేట గ్రామంలో సొసైటీ ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయించుకొని కొబ్బరికాయలు కొట్టి పాడి కొనుగోలు సెంటర్ ను ప్రారంభించారు.కొనుగోలు సెంటర్కు తీసుకువచ్చే వరి ధాన్యం తాలు తప్ప లేకుండా శుభ్రపరచుకొని తీసుకువస్తే మద్దతు ధరతో పాటు సన్న రకానికి 500 రూపాయల బోనస్ వస్తుంది కావున రైతులందరూ గమనించి బ్రోకర్ లను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు సెంటర్ లోనే తమ వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని సన్నా రకమైన వడ్లకు మద్దతు ధర కాకుండా 500 రూపాయల బోనస్ వస్తుంది కాబట్టి రైతులు సమన్వయంతో సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు, సొసైటి చైర్మన్ చిన్నారెడ్డి, జెసిబి సీను, సొసైటీ డైరెక్టర్ మహేందర్, గామా గంగారం, కరణల భూమయ్యా, రాజేందర్, జెలెందర్, దినకర్, కుంట గంగాధర్, లోలం సిను, నల్ల చిన్నయ్య, నల్ల పెద్ద గంగారం,చిన్న గంగారం, తిరుపతీ, రాకేష్ , మల్లు తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను

# ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది





**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి మండల కేంద్రంతో పాటుగా కిష్టంపేట గ్రామంలో,జగిత్యాల జిల్లా, లికథలాపూర్ మండల కేంద్రంలోలి శనివారం తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరా సంస్థ లిమిటెడ్ ద్వార ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధ్యానం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.

## అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామివారి సేవలో...

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- హనుమాన్ జయంతి వేడుకల ఏర్పాట్లు భేష్..!
- మన రాష్ట్రంలో హనుమాన్ ఆలయం లేని గ్రామాలు లేవు
- వేములవాడ ఎమ్మెల్యే, విప్ :ఆది శ్రీనివాస్





**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ అర్బన్ మండలం,అగ్రహారంలో హనుమాన్ చిన్న జయంతి వేడుకలను పురస్కరించుకొని వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ నాగారపు శ్రీనివాస్,ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు.దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి, స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపి, ఆలయంలో స్వామి వారి జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని,ఏర్పాట్లు భేషుగ్గా చేశారని కితాబిచ్చారు.మన రాష్ట్రంలో హనుమాన్ ఆలయం లేని గ్రామాలు లేవని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.గతంలో ఎమ్మెల్యే గా కాకున్నా ప్రతి ఏటా ఆలయానికి వచ్చి స్వామి వారిని దర్శించుకునేవాడినని గుర్తు చేశారు.

### అంజన్న ఆలయ అభివృద్ధి కి కృషి..

ఆలయ అధికారులు,అంజన్న భక్తుల సూచనల మేరకు సమగ్ర కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అగ్రహారం శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో

# పోషణ పక్ష పక్వాడ కార్యక్రమాలు



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, మల్లాపూర్,కొదురుపాక సెక్టర్ సూపర్వైజర్ శంకరమ్మ ఆధ్వర్యంలో ఘనంగా పోషణ మాస పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈనెల 8 నుండి 22 తారీకు వరకు పోషణ మాస ఉత్సవాలు ఉంటాయని అందులో భాగంగానే పోషణ పదార్థాలు తీసుకోవాలని,పరిశుభ్రత పై తల్లులకు అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తీసుకునే పోషణహకారాల గురించి తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రత్యేకమైన పోషణాకారాలు ఆహారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ అంగన్వాడి టీచర్ అరుంధతి, ఆయాలు హెల్త్ సిబ్బంది సూపర్వైజర్లు ఉమా కళావతి, ఏఎన్ఎం పుష్పలత,సులోచన, ఆశా వర్కర్ శారద,గర్భిణీలు, బాలింతలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# భక్తులకు మజ్జిగ..పండ్లు.. మినరల్ వాటర్ అందజేత

- ముఖ్య అతిథిగా పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్ హాజరై.. ట్రస్ట్ సేవలను కొనియాడారు



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో శనివారం సంకట వీర విమోచన భక్త వీరాంజనేయ స్వామి జాతర సందర్భంగా అగ్రహారానికి సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులకు మజ్జిగ,అరటి పండ్లు,చల్లని మినరల్ వాటర్ అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు ట్రస్టు మధు మహేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ పట్టణ సర్కిల్



ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ హాజరై, వారి చేతులమీదుగా భక్తులకు మజ్జిగ, పండ్లు,చల్లని తాగునీరు అందించి, ట్రస్ట్ నిర్వహిస్తున్న సామాజిక సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు డాక్టర్ బెజ్జంకి రవీందర్,వొడ్యాల వేణు,పాత సంతోష్,పసుల శ్రీనివాస్, గొండ ప్రసాద్ చిన్నారులు పాత సహస్ర,ఋషీకేశ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ చిన్న జయంతి వేడుకలు



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ నియోజకవర్గం, చందుర్తి మండలంలో శ్రీ హనుమాన్ చిన్న జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు ఉదయాన్నే హనుమాన్ ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలతో, హనుమాన్ నామస్మరణతో గ్రామాలు మారుమోగాయి.మండలంలోని బండపల్లి,చందుర్తి, మల్యాల,లింగంపేట,కట్ట లింగంపేట,మూడపల్లి తదితర గ్రామాల్లో హనుమాన్ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.బండపల్లి గ్రామంలో భక్తులకు గ్రామానికి చెందిన నాయకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.అనంతరం హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## భారీ అగ్ని ప్రమాదం

# రూ.2 కోట్ల విలువైన ఆస్తి నష్టం

- మెట్పల్లి మండలం కొండ్రికర్లలోని మహాలక్ష్మి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో అగ్ని ప్రమాదం



**జగిత్యాల జిల్లా బ్యూరో (ప్రశ్న న్యూస్)** జగిత్యాల జిల్లాలో మెట్పల్లి మండలం లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో సుమారు రూ. 2 కోట్ల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. మెట్పల్లి మండలం కొండ్రికర్ల గ్రామ శివారులోని మహాలక్ష్మి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో శనివారం ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి.ఈ ప్రమాదంలో సుమారు 5 వేల క్వింటాళ్ల వరి ధాన్యం, 85 వేల గోనె సంచులు కాలి బూడిదైనట్లు మిల్లు యజమాని గంగారెడ్డి తెలిపారు. ఈ ప్రమాదం కారణంగా దాదాపు రూ. 2 కోట్ల విలువైన ఆస్తి నష్టపోయానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

## మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడటమే

# కూటమి ప్రభుత్వ ధ్యేయం

- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



**దర్శి (ప్రశ్న న్యూస్ )** మండలం రామచంద్రాపురం గ్రామంలో శ్రీ సీతా రామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభనా కార్యక్రమంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని డాక్టర్ లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వంలో మంచి ఆలోచనలతో మంచి కార్యక్రమాలతో ప్రజల హక్కులను కాపాడటమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. కూటమి ప్రభుత్వంలో దేవుని ఆశీస్సులతో ప్రజలు ఆనందంగా జీవనం సాగిస్తూ, స్వేచ్ఛగా ఇటువంటు ఎన్నో మంచి కార్యక్రమాల నిర్వహించుకుంటూ ఉన్నారు. నేడు ప్రభుత్వంలో ప్రజల మధ్య వర్గ వైశామ్యాలు లేకుండా కులమతాలకతీతంగా దైవ భక్తితో ప్రజలందరూ కలిసి ఇలాంటి కార్యక్రమాలను జరుపుకోవడం ఒక మంచి సాంప్రదాయమన్నారు. ఈ సాంప్రదాయం కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమన్నది అర్థమవుతుంది. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక నాయకుడిగా, ఒక పాలకుడిగా ఎలా మాట్లాడారో గత వైసిపి ప్రభుత్వం లో ఆనాటి ముఖ్యమంత్రి, వారి మంత్రులు, ఎమ్మెల్యేలు , ఎంపీలు బూతులు మాట్లాడుతూ అప్పటి ప్రతిపక్ష నాయకుడైన చంద్రబాబు ని, లోకేష్ బాబు ని, భువనేశ్వరమ్మను తిడుతుంటే నవ్వుకున్నాడు, ఆనందపడ్డాడు, ప్రోత్సహించాడు. కానీ నాయకుడు ప్రజాపాలకుడైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయన సతీమణి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి తెలుగుదేశం కార్యకర్త అని కూడా చూడకుండా అతనిపై చట్టపరంగా చర్యలు తీసుకొని పార్టీ నుండి సస్పెండ్ చేశారు. ఇది ప్రభుత్వం యొక్క పనితీరు, ప్రజలు బాగుండాలి ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకువెళుతూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది. ప్రభుత్వాన్ని ఆదరించండి, అభివృద్ధికి సహకరించండి. దర్శి ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళు తున్నాం. అందరి ఆడపడుచు గా, మీ అందరి బిడ్డగా దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మారుస్తానని ఈ సందర్భంగా మరోసారి మాట ఇస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమం లో రామచంద్రాపురం గ్రామ టిడిపి నాయకులు, మహిళలు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ బుడంగుంట్ల బాలయ్య, మండల నాయకులు సానే సుబ్బయ్య, చిన్నా, టిడిపి జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కర్మన్ ఘాట్ ఆలయంలో

# ఎమ్మెల్సీ కవిత పూజలు

**హైదరాబాద్** హనుమాన్ జయంతి సందర్భంగా కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఆలయ అర్చకులు, నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు.

పూజ అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఎమ్మెల్సీ కవిత మాట్టలాడుతూ రాష్ట్ర ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు. తెలంగాణ ప్రజలందరికీ హనుమంతుడి అనుగ్రహం లభించాలి.హనుమంతుని దయతో ప్రతి ఒక్కరి జీవితాలు విజ్ఞానంతో నిండి ఉండాలి. ప్రతి ఒక్కరిలో భక్తి భావం ఉండాలి. హనుమంతుడి కృప ఎల్లప్పుడూ తెలంగాణ ప్రజలపై ఉండాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

# నగరంలో హనుమాన్ శోభాయాత్ర అదుర్స్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గత కొన్నేళ్లుగా హైదరాబాద్ మహానగరంలో హనుమాన్ శోభాయాత్రను ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రామభక్తులు.ఈనేపథ్యంలో నిన్న శనివారం ఉదయం హైదరాబాద్ గౌలిగూడ నుంచి ప్రారంభం అయిన హనుమాన్ శోభాయాత్రను ప్రతి ఒక్కరూ తిలకించేందుకు భారీ ఎత్తున ర్యాలీగా బయలుదేరిన విషయం తెలిసిందే! ప్రధాన రహదారులు!కాషాయంతో కిక్కిరిసిన జనంతో నిండిపోయింది. వాహనాలపైముందుకు సాగుతూ జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ శోభాయాత్ర సాగింది.భారీ బందోబస్తు నడుమ కొనసాగుతున్న శోభాయాత్రను పోలీసులు మఫ్టీలో విధులు నిర్వహిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నిఘా నేత్రాలు మధ్యలో బందోబస్తు నిర్వహించారు.అలాగే 17,000 మంది నగర పోలీసులు,3000 మంది ఆర్మీ రిజర్వుడ్ పోలీసులు, ఎనిమిది వందల మంది ట్రాఫిక్ సిబ్బందితో పాటు హనుమాన్ శోభాయాత్రలో విధులు నిర్వహించారు.గౌలిగూడలో ప్రారంభం అయిన యాత్ర తాడ్బండ్ లో పూర్తవుతున్న శోభయాత్రను అడుగడుగునా నగర కొత్వాల్ పరివేక్షనలో సాగింది.గౌలిగూడ రామ్ మందిర్ లో ఉదయం 8:30 కి హోమం పూర్తి అయినా అనంతరం ఉదయం 11.30గంటలకి మొదలైన శోభాయాత్ర.హనుమాన్ శోభాయాత్ర విగ్రహాలు ట్విన్ సిటీ 64 ప్లేస్ ల నుండి గౌలిగూడకి చేరుకొన్నాయి.మొత్తం 3000 మంది బజరంగ్దళ్ కార్యకర్తలు సురక్ష టీమ్స్ తో ఏర్పాట్లును పూర్తి చేశారు.వచ్చే భక్తులకి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పూర్తి ఏర్పాట్లు చేశారు. అలాగే సాయంత్రం ఎనిమిది గంటలకు తాడ్బండ్ దేవాలయంలో పూర్ణాహుతితో కార్యక్రమం ముగుస్తుంది నిర్వాహకులు పేర్కొన్నారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్:వీర హనుమాన్ విజయ శోభాయాత్ర గౌలిగూడ నుండి ప్రారంభమై సికింద్రాబాద్ తాడ్ బంద్ వద్ద విజయవంతంగా ముగిసింది.పెద్ద ఎత్తున భజరంగ్ దల్,హిందూ వాహిని,విశ్వహిందూ పరిషత్,హిందూ ధార్మిక సంఘాలు శోభాయాత్రలో పాల్గొన్నారు.పోలీసుల పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేసి శోభాయాత్ర ప్రశాంతంగా ముగిసే విధంగా చర్యలు తీసుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి శోభాయాత్ర పూర్తి చేశారు. హనుమాన్ భక్తులు హిందూ ధర్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



హనుమాన్ భక్తి పాటలతో పాటు,డీజే హోరు నడుమ ఉత్సాహవంతంగా శోభాయాత్ర సాగింది. హనుమాన్ విగ్రహాలను ఊరేగిస్తూ కాషాయ జెండాలతో తాడ్బండ్ ప్రాంతమంతా కాషాయ శోభను సంతరించుకుంది.

# హైదరాబాద్‌లో కల్తీ దందాకు చెక్

## - జీహెచ్ఎంసీ మాస్టర్ ప్లాన్ - ఆరు జోన్ లలో కొత్త టెస్టింగ్ ల్యాబ్ లు - ఇకపై వేగంగా చర్యలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరంలో రోజు రోజుకూ పెరుగుతున్న జనాభా, మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు ఇలా కారణాలు ఏవైనా ఎక్కువ శాతం మంది ఇంటి వంటకంటే బయట ఆహారం ఎక్కువగా తింటున్నారు. ఇదే అవకాశంగా చేసుకున్న కొందరు కల్తీగాళ్లు తినే ఆహార పదార్థాలను కల్తీమయంగా మార్చేస్తున్నారు. తాగే నీటి నుండి వంటలో నూనె వరకూ, నోరూరించే పప్పు నుండి అందులో వేసే ఉప్పు వరకూ, ఏకంగా నాన్ వెజ్ ను సైతం కుళ్లే వరకూ ఫ్రిడ్జ్ లలో నిల్వ ఉంచి, రెస్టారెంట్ లో వడ్డించేస్తున్నారంటే హైదరాబాద్ లో ఆహార కల్తీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. కనీసం బయట కప్పు టీ త్రాగాలన్నా అందులో పాలు, టీ పౌడర్, చెక్కర ఇలా ఒక్కమాటలో చెప్పాలంటే కల్తీకి కాదేదీ అనర్హం అన్నట్లుగా భాగ్యనగరంలో కల్తీ దందా ఓ రేంజ్ లో నడుస్తోంది.

సహజ సిద్ధంగా ప్రకృతిలో లభించే యాలుకలు, మసాలా దినుసులు, అల్లం, వెల్లుల్లి ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంత లిస్ట్ ను మించిపోతుంది. కళ్ల ముందు నోరూరించే , వేడివేడి ఆహారం కనిపించడంతో ఆవురావురుమంటూ తినేస్తున్నాం. ఆ వేడివేడి రుచి వెనుక దాగున్న హానికరమైన , ప్రమాదకరమైన కల్తీ దందా మాత్రం పైకి కనిపించదు. ఇలా హైదరాబాద్ నగరంలో కల్తీ ఏ స్థాయిలో చేరిందంటే, మేము ఇంతే , మారమంతే తిని చావండి మాకు నష్టం లేదు. అనేంతలా కొందరు వ్యాపారులు తెగించి మరీ కల్తీ కక్కుర్తికి జనం ప్రాణాలను బలిచేస్తున్నారు. ఇందుకు ఫుడ్ ఇన్స్పెక్టర్లు కూడా సహకరిస్తున్నారు ఇక వారి విధులు వారు చేయడంలో పూర్తిగా విఫలం చెందారు అందుకోసమే కల్తీ రాజ్యం తాండవం చేస్తుంది.

### - ఇన్నాళ్లు ఎందుకు కట్టడి చేయలేకపోయారంటే..

హైదరాబాద్ మహానగరంలో కల్తీ ఏ స్థాయిలో విస్తరించిందో అధికారులకు అంత తెలుసు. కానీ ఒక్క అధికారి కూడా నీతి నిజాయితీగా విధులు నిర్వహించకపోవడం వలనే అవినీతి, అక్రమాలు రాజ్యమేలుతున్నయనేది బహిరంగ రహస్యమే. కల్తీ ఆహారాలు ఎంతలా మనిషి జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందో అదీ తెలుసు. కానీ కట్టడి చేయడం, పూర్తిగా నిర్మూలించే దిశగా చర్యలు తీసుకోవడంలో ఎందుకు విఫలమవుతున్నారనే సందేహాలు అందరిలో ఉన్నాయి. అయితే అధికారుల వాదన మరోలా ఉంది. కల్తీ హద్దులు దాటిన మాట వాస్తవమే. అయితే నగరంలో విపరీతంగా పెరిగిన జనాభాకు, వేగంగా విస్తరించిన కల్తీ మాఫియాకు చెక్ పెట్టే స్థాయిలో తనీఖీ సిబ్బంది లేకపోవడం, ఉన్న సిబ్బంది అవినీతికి పాల్పడడం, కల్తీ జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించినా, ఫిర్యాదులపై అధికారులు స్పందిచినా, టెక్నికల్ గా నిరూపించాలంటే అది టెస్టింగ్ ల్యాబ్ లో సాధ్యం. హైదరాబాద్ నగరానికి ఒకే ఒక్కటి అందుబాటులో ఉండటంతో రిపోర్ట్ రావడం విపరీతంగా ఆలస్యమైయ్యేది. ఒకవేళ రిపోర్టు వచ్చిన అధికారులు దానిని పత్రికా ముఖంగా వెల్లడించరు, వాళ్లతో వెళ్లి అంతర్గత ఒప్పందాలు చేసుకొని మౌనంగా ఉంటారు. దీంతో కల్తీ మాఫియాపై చర్యలు తీసుకోవడంలోనూ విపరీతంగా ఆలస్యం జరిగేది. కొన్ని సందర్భాల్లో విసిగిపోయిన ఫిర్యాదుదారులు లైట్ తీసుకోక తప్పని పరిస్థితి. అందుకోసమే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఫుడ్ ఇన్స్పెక్టర్లు విధులు నిర్వహించకుండా కాలక్షేపం చేస్తూ నెల వసూళ్లకు పరిమితమయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి.




### కల్తీ కట్టడికి జిహెచ్ఎంసీ తాజా సరికొత్త వ్యూహం ఏంటి..

నగరంలో కల్తీని కట్టడి చేయాలంటే ముందుగా టెస్టింగ్ ల్యాబ్ ల సంఖ్యను పెంచాలని భావించిన జిహెచ్ఎంసీ అధికారులు, హైదరాబాద్ వ్యాప్తంగా ఒక్కో జోన్ లో ఒక్కో ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ను ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇలా జిహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ఆరు జోన్ లలో కొత్త టెస్టింగ్ ల్యాబ్ లు అందుబాటులోకి రాబోతున్నాయి. ఈ కల్తీ కట్టడికి ప్రతీ జోన్ కు ఆయా జోనల్ కమీషనర్ ను ప్రత్యేక అధికారిగా నియమించబోతున్నారు. వీటితో పాటు 15 మొబైల్ టెస్టింగ్ ల్యాబ్ లను అందుబాటులోకి తెచ్చేందుకు సిద్ధమైయ్యింది జిహెచ్ ఎంసి. ఇలా టెస్టింగ్ ల్యాబ్ ల సంఖ్య పెరగడంతో కల్తీ సాంపిల్స్ తీసుకున్న 14రోజుల్లోనే , ఏ స్థాయిలో కల్తీ జరిగిందో రిపోర్ట్ వేగంగా వచ్చేస్తుంది. అలా రిపోర్ట్ ఆధారంగా బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతోపాటు, హొటల్ లేదా వ్యాపార సముదాయం సీజ్ చేయడం ఇలా అన్ని చకచకా జరిగిపోతాయి. ఎప్పుడైతే చర్యలు కఠినంగా అమలవుతున్నాయని సంకేతాలు బయటకు వెళతాయో, అప్పుడు కల్తీ మాఫియా ఖచ్చితంగా అదుపులోకి వస్తుంది. తాజాగా ఈ సరికొత్త వ్యూహంతో జిహెచ్ఎంసీ కల్తీ కంత్రీల తాగతీసేందుకు సిద్ధమైయ్యింది. కానీ ఇదంతా జరగాలంటే ముఖ్యంగా ఫుడ్ ఇన్స్పెక్టర్లు నీతి నిజాయితీగా పనిచేయాలి కానీ అది అసాధ్యం అన్నది అందరికీ తెలిసిందే.

# మళ్లీ సెంటిమెంట్ ఆలోచనలో గులాబీ బాస్‌లు

## - వర్క్ అవుట్ అవుతుందా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో తమ ఇమేజ్ పూర్తిగా తగ్గిపోతుందని భావించినప్పుడల్లా బీఆర్ఎస్ కి ఒక బ్రహ్మాస్త్రం దొరుకుతుంది. ఏపీ, తెలంగాణ ప్రజల మధ్య సెంటిమెంట్ రెచ్చగొట్టేలా మాట్లాడుతుంటారు ఆ పార్టీ నేతలు. తాజాగా తెలంగాణ నీళ్లను ఏపీ నాయకులు దొంగిలించుకు పోతున్నారంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆరోపించారు. చంద్రబాబు సీఎం అయ్యాక ఈ ధోరణి మరింత పెరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి నీళ్లపై పట్టింపు లేదన్నారాయన. ప్రజల దృష్టి మరల్చేందుకే బీఆర్ఎస్ నేతలు ఈ వ్యాఖ్యలు చేస్తున్నారనే విషయం అందరికీ తెలిసిందే అయినా ఎవర్ గ్రీన్ పాయింట్ లాగా దీన్ని రైజ్ చేస్తూ సింపతీ కోసం చూస్తున్నారు బీఆర్ఎస్ నేతలు. టీడీపీలో చంద్రబాబు, కేసీఆర్ కలసి పనిచేశారు. నందమూరి తారక రామారావుపై అభిమానంతో తన కుమారుడికి తారక రామారావు అనే పేరు పెట్టుకున్నారు కేసీఆర్. అయితే ఆ తర్వాత మాత్రం చంద్రబాబు అంటే కేసీఆర్, కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలంతా ఎగిరిపడుతున్నారు. అదే సమయంలో జగన్ ని మాత్రం కేసీఆర్ బాగా దగ్గరకు తీస్తుంటారు. తాజాగా మరోసారి జగన్ పై బీఆర్ఎస్ ప్రేమ బయటపడిరది. వైసీపీ హయాంలో తెలంగాణ నీళ్లను ఏపీ తీసుకెళ్లలేదని, చంద్రబాబు సీఎం అయ్యాకే ఈ ధోరణి పెరిగిందంటున్నారు జగదీష్ రెడ్డి. నాగార్జున సాగర్ పూర్తిగా చంద్రబాబు చేతుల్లోకి వెళ్లిపోయిందని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంత వరకు సాగర్ వద్ద ఏపీ సీఆర్పీఎఫ్ బలగాలను రానివ్వలేదని అన్నారాయన. ములుగు సీఆర్పీఎఫ్ బలగాలయినా, విశాఖ బలగాలయినా అవి కేంద్ర బలగాలు, రాష్ట్ర ప్రభుత్వాల అధీనంలో ఉన్నా కూడా అవి కేంద్ర బలగాలనే గుర్తించాలి. మరి కేంద్రానికి చెందిన బలగాలు ప్రాజెక్ట్ ల వద్ద పహారా కాస్తుంటే జగదీష్ రెడ్డికి వచ్చిన అభ్యంతరమేంటని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. నీటి విషయంలో గతంలో కూడా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు బీఆర్ఎస్ నేతలు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మరోసారి అవే డైలాగులు చెబుతున్నారనే ఆరోపణలు వినపడుతున్నాయి. కాళేశ్వరం తప్పుల్ని కప్పి పుచ్చుకోడానికి నానా తంటాలు పడిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు ఏపీ ప్రభుత్వాన్ని సాకుగా చూపించి ప్రజల్ని రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఏపీలో టీడీపీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిరది. వాస్తవానికి ఎన్డీఏకి, కాంగ్రెస్ కి పూర్తిగా పొసగదు. అలాంటప్పుడు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ఏపీలోని కూటమి ప్రభుత్వంతో ఎందుకు లాలూచీ పడుతుంది. ఒకవేళ పడినా, తెలంగాణ ప్రజల భవిష్యత్ ని పణంగా పెడితే అది రాజకీయంగా తమకు ఇబ్బంది అనే విషయం నాయకులకు తెలియదా.? ఈ లాజిక్ తెలియకుండా జగదీష్ రెడ్డి ఏపీ పేరు చెప్పి తెలంగాణలో పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్దగా పబ్లిసిటీ లేకపోవడంతో సభ ఫ్లాప్ అవుతుందేమోననే ఉద్దేశంతో ఇప్పుడిలా మాట్లాడుతున్నారని, ప్రజల్ని రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అంటున్నారు. మొత్తమ్మీద బీఆర్ఎస్ కి జగన్ పై సాఫ్ట్ కార్నర్ ఉందనే విషయం మరోసారి రుజువైంది. అదే సమయంలో చంద్రబాబుపై మాత్రం ఆ పార్టీ నేతలు కోపంతో రగిలిపోతున్నారు. బాబుని చూపించి తెలంగాణలో మరోసారి సెంటిమెంట్ రాజేయాలనుకుంటున్నారు. కానీ బీఆర్ఎస్ నేతల జిమ్మిక్కులను తెలంగాణ ప్రజలు నమ్మే ప్రసక్తే కనిపించడం లేదు. గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ నేతలు తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా సర్వనాశనం చేశారని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా వాళ్లపై అనేక దాడులు చేయడంతో పాటు చనిపోయిన యువతి యువకులపై తప్పుడు ఆరోపణలు చేసి ప్రజా ఆగ్రహానికి గురైన సంగతిని ప్రజలు ఇంకా మర్చిపోలేరు.




# నిజాయితీ, నిష్పాక్షికంగా వార్తలు రాయాలి

**-సుప్రీం కోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఎన్ వి రమణ**

**- బాధ్యతతో కూడిన జర్నలిజం చేయాలి**

**- నమ్మకం పోతే గౌరవం సమాజంలో ఉండదు**

**- జర్నలిస్ట్ లు సంఘటితం కావాలి**

**విజయవాడలో ఉత్తమ జర్నలిస్ట్ లకు ఉగాది పురస్కారాల ప్రధానం**

**విజయవాడ (ప్రశ్న న్యూస్)** ఏ వార్త అయినా నిజాయితీతో రాయాలని, వార్త నిష్పాక్షికంగా ఉండాలని, విలేకరులు బాధ్యతతో కూడిన జర్నలిజం చేయాలని సుప్రీం కోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఎన్ వి రమణ అన్నారు. తెలుగు జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం విజయవాడలోని తుమ్మల పల్లి క్షేత్రయ్య కళా క్షేత్రంలో జరిగిన జర్నలిస్ట్ లకు ఉగాది పురస్కారాల ప్రధాన కార్యక్రమానికి ఆయన చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ వృత్తి, ఉద్యోగం అయినా గౌరవం ఉండాలన్నారు. వృత్తి పట్ల ఎంత నిబంద్ధతతో పని చేస్తున్నామో ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. విలేకరులు సమాజ హితం కోసం ఉపయోగ పడే వార్తలు రాయాలని సూచించారు. నిజం లేని వార్తలు రాస్తే సమాజంలో గుర్తింపు ఉండదన్నారు. హక్కుల గురించి అడిగే టపుడు బాధ్యతలు గుర్తించాలలని ఉద్బోధించారు. విలేకరులు వార్తలో వాడే భాష గౌరవంగా, హుందా తనంగా ఉండాలని చెప్పారు. తెలుగు జర్నలిస్ట్ లు అందరికీ అర్థం అయ్యేలా భాష వాడకన్నారు. టీ వీ చానల్స్ వచ్చాక ఊహా జనిత వార్తలు ఎక్కువ వస్తున్నాయన్నారు. ఇది మంచి పద్ధతి కాదనీ, క్వాలిటీ వార్త లు రాసే జర్నలిస్ట్ లు పెరగాలన్నారు. ఆయా రంగాల జర్నలిస్ట్ లు సంబంధిత అంశాలపై సంపూర్ణ అవగాహన పెంచుకున్నా తర్వాతే రంగంలో దిగాలన్నారు. 99 శాతం మంది జర్నలిస్ట్ లు ఉండేందుకు ఇల్లు లేక పిల్లల్ని చదివించ లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. కొద్ది మంది జర్నలిస్ట్ లకు ఎక్కువ సంఘాలు అవసరం లేదన్నారు. సంఘటిత శక్తి గా ఉంటేనే హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారం సాధ్యమన్నారు.

జర్నలిస్ట్ సంఖ్య ను నియంత్రించాల్సి అవసరం ఉందనీ, వృత్తి నైపుణ్యం పెంచేందుకు జర్నలిస్ట్ లకు ప్రతి ఏటా శిక్షణ అవసరం అన్నారు. వినోదం, విజ్ఞానం, అందించాల్సి జర్నలిస్ట్ ల సంఖ్య ఎంత పెరిగిందో విమర్శలు కూడా అంతే పెరిగాయన్నారు.

### నేను జర్నలిస్టునే

తాను కూడా న్యాయవాద వృత్తిలోకి రాకముందు మొదట ఉద్యోగం జర్నలిస్ట్ గానే పని చేశాననీ సుప్రీం కోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఎన్ వి రమణ అన్నారు. తాను వార్త పత్రికలకు వ్యాసాలు రాసేవాడిననీ ఆ క్రమంలో ఈనాడు లో సబ్ ఎడిటర్ గా పని చేయాలని ఆఫీస్ కు వెళ్ళానని చెప్పారు. ఇంటర్వ్యూ కు అటెండ్ అయితే వ్యాసాలు నువ్వే రాశావా? అని అడిగారని, తానే రాశానని చెబితే... డెస్క్ లో కాకుండా రిపోర్టింగ్ అవకాశం ఇచ్చారన్నారు. కొంతకాలం విజయవాడ సిటీ లో జర్నలిస్ట్ గా పని చేశాననిగుర్తు చేశారు. అప్పట్లో కొద్ది మంది మాత్రమే జర్నలిస్ట్ లు ఉండేవారు. ఇపుడు చాలా పెరిగారన్నారు.



అప్పట్లో ఎక్కడికి వెళ్లినా చాలా మర్యాద చేసేవారని, చాలా గొప్పగా గర్వంగా ఉండేదన్నారు. ప్రముఖ సంఘ సేవకులు ఆదం నిజాం బాబా మాట్లాడుతూ సమాజంలో రియల్ హీరో లు జర్నలిస్టు లు, వారిని సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి చేతుల మీదుగా గౌరవించడం గొప్పవిషయమన్నారు. స్పందన ఈద ఫౌండేషన్ ఇంటర్నేషనల్ చైర్మెన్ ఈద శ్యామ్యూల్ రెడ్డి మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో జర్నలిస్ట్ ల మీద గురుతర బాధ్యత ఉంది. టీ జే ఎస్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడవరపు రంగనాయకులు మాట్లాడుతూ జర్నలిస్ట్ కార్పొరేషన్ , మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి అన్నారు. సుప్రీం కోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ ఎన్ వి రమణ చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు ను అందుకున్న బాపట్ల కృష్ణమోహన్ (ప్రజా సంకల్పం) పుష్పలత తో ఈ అవార్డును తీసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తమ జర్నలిస్టు అవార్డును తీసుకోవడంతో నాపై ఇంకా బాధ్యత పెరిగిందని సమాజంలో ఉన్నది ఉన్నట్టుగా జర్నలిస్టు మాట్లాడిన దినపత్రికల్లో రాసిన కొంతమందికి నచ్చడం లేదని అయినా కూడా సమాజ శ్రేయస్సు కై జర్నలిస్టు పాత్ర కఠినమైన, ఉన్నది ఉన్నట్టుగానే రాయడం మాట్లాడడం జర్నలిస్టు యొక్క నైజం అని ఈ సందర్భంగా అన్నారు.

# మరో ఆడ బిడ్డ నితీష బాధ్యతలు తీసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ వెంకట్



విజయవాడ (ప్రశ్న న్యూస్) ఈ రోజులలో కన్న తల్లి తండ్రి లే పిల్లలను పట్టించుకోవడం లేదు అలాంటిది అనాధలను వృద్ధులను చేరదీసి వాళ్లకు మంచి చెడులు చూసుకుంటూ తన తల్లిదండ్రుల వలె ఆదరిస్తున్న హెల్పింగ్ హాండ్స్ వెంకట్ సేవలకు ప్రతి ఒక్కరం హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే ఆయనకు అండగా నిలవాల్సిందే. మరో ఆడబిడ్డ బాధ్యతలను సైతం తీసుకోవడం జరిగింది. నితీష తల్లి పేదరికం, వ్యక్తిగత కష్టాలు ఇబ్బంది వల్ల చదివించలేక తన బాధ్యత హెల్పింగ్ హ్యాండ్స్ కు అప్పగించడం జరిగింది. నితీషకు ఆకలి బాధ లేకుండా చదివించే బాధ్యత వెంకట్ తీసుకోవడం జరిగింది. తన భవిష్యత్ బాగుండాలి అని మీ మంచి మనసుతో ప్రజలు దీవించాలని హెల్పింగ్ హ్యాండ్స్ వెంకట్ కోరుతున్నారు. గమనిక: వ్యక్తిగత కారణాలు, పేదరికం వల్ల తినడానికి చదువు కోసం ఇబ్బంది పడే వారికి ఆశ్రమం అవసరం అయితే 9949926465 కి సంప్రదించగలరని హెల్పింగ్ హ్యాండ్స్ వెంకట్ తెలిపారు.

# ఏకలవ్యుడు స్ఫూర్తి ప్రదాత

## - ఎమ్మెల్యే గల్లా మాధవి



గుంటూరు (ప్రశ్న న్యూస్ )ఏకలవ్యుడు విద్యార్థులకు స్ఫూర్తి ప్రదాత అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి తెలిపారు. గుంటూరు నగరాలులోని ఐడి ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన ఏకలవ్యుడి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ గురువు లేకపోయినా విలువిద్యలో రాణించారని, పట్టుదల, మంచి సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమన్నారు. విలువిద్యను అభ్యసించాలనే ఆసక్తితో ఏకలవ్య ద్రోణుడిని ఆశ్రయించగా తిరస్కరించడంతో బంక మట్టితో గురువు విగ్రహాన్ని ప్రతిష్ఠించి స్వాధ్యయనం ద్వారా విద్య పొందిన మహోన్నత వ్యక్తి ఏకలవ్యుడు అని కొనియాడారు. ఇటువంటి మహనీయుల జీవితమే నేటి భారతీయులకు, విద్యార్థులకు స్ఫూర్తి కావాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆశాభావం వ్యక్తం చేశారు

## రాజీవ్ యువ వికాసం

# దరఖాస్తు ప్రక్రియలో తీవ్ర ఇబ్బందులు

**- సర్వర్ లోపాలు, సాంకేతిక సమస్యల కారణంగా జాప్యం**

**- ఇంటర్నెట్, మీసేవ కేంద్రాల వద్ద దరఖాస్తుదారుల పడిగాపులు**

**- దరఖాస్తు గడువును పెంచాలని యువత డిమాండ్**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు ప్రక్రియలో పలు సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. సర్వర్ లోపాలు తలెత్తడంతో దరఖాస్తు ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇంటర్నెట్ సెంటర్లు, మీసేవ కేంద్రాల వద్ద దరఖాస్తుదారులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. దరఖాస్తు చివరి దశకు చేరుకున్న సమయంలో సర్వర్ మొరాయించడంతో ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా, సాంకేతిక సమస్యల కారణంగా ఇదివరకే దరఖాస్తు చేసుకున్నట్లుగా చూపిస్తోందని పలువురు అభ్యర్థులు వాపోతున్నారు. దరఖాస్తు సమర్పించిన అనంతరం ఫారం డౌన్‌లోడ్ కావడానికి సైతం అధిక సమయం పడుతోంది. దీంతో దరఖాస్తుదారులు పదే పదే మీసేవ కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోంది. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు గడువు ఈ నెల 14న ముగియనుంది. కావున ప్రభుత్వం దరఖాస్తు గడువును పెంచాలని, అలాగే సర్వర్ లోపాలను రాకుండా చూడాలని యువత ప్రభుత్వాన్ని కోరుతుంది. సొంత వ్యాపారాలు ప్రారంభించాలనుకునే యువతకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా అర్హులైన వారికి ప్రభుత్వం సబ్సిడీపై రుణాలు అందించనుంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588